అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :52 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ సోమవారం- 24 - నవంబర్- 2025

## రైవాడ డ్యామ్‌లో పడవ బోల్తా.. ముగ్గురు మృతి

అల్లూరి జిల్లాలోని జీనబాడులో విషాదం నెలకొంది.

రైవాడ డ్యామ్‌లో పడవ బోల్తాపడి ముగ్గురు మరణించారు.

గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.



ఢిల్లి : అల్లూరి సీతారామరాజు జిల్లా, నవంబర్ 23: అనంతగిరి మండలంలో తీవ్ర విషాదం నెలకొంది. జీనబాడు సమీపంలోని రైవాడ డ్యామ్‌లో ఓ పడవ బోల్తాపడి.. ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారు. ఈ ఘటనలో ఇప్పటివరకూ ఒకరి మృతదేహం లభించగా.. మిగిలినవారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు అధికారులు. ప్రమాదానికి ముందు పడవలో మొత్తం నలుగురు వ్యక్తులు ప్రయాణిస్తున్నారు. అయితే, ప్రమాదవశాత్తూ పడవ బోల్తాపడగా ముగ్గురు గల్లంతయ్యారు. మిగతా..2లో

## బంగాళాఖాతంలో ‘సెన్యార్’... ముంచుకొస్తున్న తుపాను ముప్పు


బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం

రాగల కొన్ని రోజుల్లో తుసానుగా మారే అవకాశం

అండమాన్ నికోబార్ దీవులకు భారీ వర్ష సూచన

మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక

తుపాను గమనంపై ప్రస్తుతానికి వీడని అనిశ్చితి



బంగాళాఖాతంలో మరో తుపాను ముంచుకొస్తోంది. మలక్కా జలసంధి, దక్షిణ అండమాన్ సముద్రం పరిసరాల్లో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం రానున్న 24 గంటల్లో వాయుగుండంగా, ఆ తర్వాత తుపానుగా మిగతా..2లో

## ఈ నెల 28న అమరావతికి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ..



2

- ఆర్బీఐ సహా 25 బ్యాంకులకు భూమిపూజ చేయనున్న కేంద్ర మంత్రి
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- రాజధానిని ఆర్థిక కేంద్రంగా మార్చే దిశగా కీలక అడుగు
- ఆర్బీఐ సహా పలు జాతీయ, ప్రైవేట్ బ్యాంకుల భవనాలకు భూమి పూజ

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ఘట్టానికి రంగం సిద్ధమైంది. రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా అమరావతిని తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా, ఈ నెల 28న ఒకేసారి 25 బ్యాంకుల భవన నిర్మాణాలకు భూమి పూజ జరగనుంది.

## మానవ రూపంలో అవతరించిన దేవుడు సత్యసాయి

### పుట్టపర్తిలో ఘనంగా సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

- వేడుకలకు హాజరైన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- సత్యసాయి ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, తాగునీటి సేవలను గుర్తుచేసిన ముఖ్యమంత్రి
- ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ఆధ్వర్యంలో అధికారికంగా వేడుకల నిర్వహణ




మిగతాది 2లో

అమరావతి :శ్రీ సత్యసాయి బాబా మానవ రూపంలో అవతరించిన దైవమని, ఆయన తన సామాజిక సేవ, ఆధ్యాత్మిక భావనలు, అహింసా మార్గంతో కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. “అందరినీ ప్రేమించు, అందరికీ సేవ చేయి.. ఎల్లప్పుడూ సాయపడు, ఎవరినీ నొప్పించకు” అనే బాబా బోధనలు విశ్వవ్యాప్తమని ఆయన అన్నారు. ఆదివారం పుట్టపర్తిలో జరిగిన సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, “ఒక గొప్ప సంకల్పంతో 1926 నవంబర్ 23న సత్యసాయి బాబా ఈ పుణ్యభూమిలో అవతరించారు. తన 86 ఏళ్ల జీవితాన్ని ఇక్కడే గడిపి, భగవాన్ సాయి తత్వాన్ని ప్రపంచానికి అందించారు. జ్ఞానాన్ని పంచి, సరైన మార్గాన్ని చూపించారు” అని స్మరించుకున్నారు. కేవలం 8 ఏళ్ల వయసు నుంచే ప్రార్థనలు, కీర్తనలు, భజనలతో

## టీమిండియా అంధుల మహిళల జట్టుకు ఏపీ మంత్రి నారా లోకేశ్ అభినందనలు



- తొలి అంధ మహిళల టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు
- చారిత్రక విజయంపై అభినందనలు తెలిపిన నారా లోకేశ్
- భారత క్రీడాకారిణుల ధైర్యం, పట్టుదలను కొనియాడిన మంత్రి
- పోరాటపటిమ చూపిన నేపాల్ జట్టుకు కూడా ప్రశంసలు

అమరావతి : తొలిసారిగా జరిగిన అంధ మహిళల టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించిన భారత జట్టుపై ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ చారిత్రక విజయం పట్ల ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా లోకేశ్ స్పందిస్తూ, “భారత జట్టు ధైర్యం, పట్టుదల ప్రపంచ వేదికపై ప్రకాశించడం ఎంతో ఆనందంగా ఉంది. వారు దేశానికి గొప్ప కీర్తిని తీసుకువచ్చారు” అని కొనియాడారు. భారత క్రీడాకారిణుల అద్భుత ప్రదర్శన ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. మిగతా..2లో

## భారత్ ఒక హిందూ దేశం: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



2

- దండయాత్రల రోజులు పోయాయి, రామాలయంపై జెండా ఎగిరిందన్న భగవత్
- భౌతిక సంపద పెరిగినా సమాజంలో నైతికత లోపించిందని వ్యాఖ్యలు
- సమస్యలకు భగవద్గీతలోనే పరిష్కారం ఉందన్న ఆర్ఎస్ఎస్ చీఫ్
- లక్నోలో జరిగిన కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరు

## ‘నాసిన్’ కేంద్రంలో ట్రైనీల ఇంటరాక్షన్ ప్రోగ్రామ్... ఉపరాష్ట్రపతితో కలిసి హాజరైన మంత్రి లోకేశ్

- పాలసముద్రం నాసిన్ కేంద్రంలో ఉపరాష్ట్రపతి, మంత్రి లోకేశ్ పర్యటన
- వికసిత్ భారత్ నిర్మాణంలో సివిల్ సర్వెంట్లదే కీలకపాత్రన్న ఉపరాష్ట్రపతి
- పన్ను ఎగవేతదారులను కఠినంగా అరికట్టాలని అధికారులకు సూచన
- జీఎస్టీని చరిత్రాత్మక సంస్కరణగా అభివర్ణించిన సీపీ రాధాకృష్ణన్
- బృంద స్ఫూర్తితో పనిచేయాలని యువ అధికారులకు దిశానిర్దేశం



శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ కేంద్రంలో సివిల్ సర్వీసెస్ ఆఫీసర్ ట్రైనీలతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో కలిసి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ అధికారులను ఉద్దేశించి ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ, ‘వికసిత్ భారత్’ నిర్మాణంలో సివిల్ సర్వెంట్లు కీలకపాత్ర పోషించాలని, దేశాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జీఎస్టీని ఒక చరిత్రాత్మక సంస్కరణగా అభివర్ణించిన ఆయన, మిగతా..2లో

## వందేమాతరం’ ఆలాపనపై రగడ స్కూళ్లలో తప్పనిసరి చేస్తానన్న యోగి

యూపీ స్కూళ్లలో వందేమాతరం తప్పనిసరి చేసే దిశగా సన్నాహాలు

కీలక ప్రకటన చేసిన సీఎం యోగి ఆదిత్యనాథ్- 1937లో కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది?

వందేమాతరం ఆలాపనపై సుప్రీంకోర్టు తీర్పు ఏం చెప్పింది?



ఢిల్లి : రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో వందేమాతరాన్ని ఆలపించడాన్ని తప్పనిసరి చేస్తామని ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ నవంబర్ 10న ప్రకటించారు. ప్రధాని మోదీ నవంబరు 7న కీలక వ్యాఖ్యలు చేసిన తర్వాత ఈ ప్రకటన వెలువడింది. “1937లో వందేమాతరంలోని ముఖ్యమైన శ్లోకాలను కాంగ్రెస్ పార్టీ తొలగించింది. ఆ నిర్ణయం దేశ ప్రజల విభజనకు బీజాలు వేసింది. నాటి విభజన మనస్తత్వమే నేటికీ దేశానికి ఒక సవాలుగా మారింది” అని ప్రధాని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆ గేయంతో ముడిపడిన కీలక ఘట్టాలపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఇంతకీ 1937లో కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది? వందేమాతరాన్ని కొందరు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? దాని ఆలాపనపై భారత రాజ్యాంగ సభ, సుప్రీంకోర్టు ఏం చెప్పాయి? నాటి గాంధీజీ నుంచి నేటి మేధావులు, నేతలు, చరిత్ర పరిశోధకుల దాకా ఎవరి అభిప్రాయం ఏమిటి? ఈటీవీ భారత్ పరిశీలనాత్మక కథనమిది.

బెంగాల్ విభజన నుంచి వందేమాతరం ఆలాపన దాకా!

ఉత్తర్?ప్రదేశ్ మాజీ సమాచార కమిషనర్ సయ్యద్ హైదర్ అబ్బాస్ రిజ్వీ ప్రకారం, వందేమాతరం పాటకు సుదీర్ఘ చరిత్ర ఉంది. 1905 అక్టోబరు 16న బంగాల్ విభజన జరిగింది. దీంతో మతపరమైన అల్లర్లు జరిగాయి. బ్రిటీష్ వారి కుట్ర వల్లే హిందువులు, ముస్లింల మధ్య గ్యాప్ పెరిగింది. ఈ క్రమంలో ముస్లింలలోని కొందరు వందేమాతరం గేయాన్ని వ్యతిరేకించారు. ఈ తరుణంలో 1909లో మింటో- మార్లే సంస్కరణలను బ్రిటీష్ సర్కారు ప్రవేశపెట్టింది. పరిస్థితి ఎంతకూ అదుపులోకి రాకపోవడంతో, 1911లో బంగాల్ విభజన నిర్ణయాన్ని బ్రిటీష్ వారు వెనక్కి తీసుకున్నారు. ముస్లింల కోసం ప్రత్యేక నియోజకవర్గాలను ప్రవేశపెడతామని ప్రకటించారు. ఈ నిర్ణయం కూడా అల్లర్లకు దారితీసింది. మిగతా..2లో

## తెలంగాణ డీసీసీలకు కొత్త అధ్యక్షులు



2

- జాబితాను అధికారికంగా ప్రకటించిన కేసీ వేణుగోపాల్
- సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇచ్చిన కాంగ్రెస్ అధిష్ఠానం
- 33 జిల్లాలు, 3 కార్పొరేషన్లకు కొత్త అధ్యక్షుల ఎంపిక
- హైదరాబాద్‌కు ముగ్గురు డీసీసీ అధ్యక్షుల నియామకం

## ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు సత్యసాయికి సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళి

- పుట్టపర్తిలో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు
- హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- పాలమూరు దాహార్తిని తీర్చిన ఘనత సత్యసాయి ట్రస్టుదేనని వ్యాఖ్య
- తెలంగాణలోనూ అధికారికంగా సత్యసాయి వేడుకలు జరుపుతామని ప్రకటన



మిగతాది 2లో

‘మానవ సేవే మాధవ సేవ’ అనే సూత్రాన్ని కేవలం ప్రవచించడమే కాకుండా, ఆచరణలో చూపి



ప్రభుత్వాలతో పోటీపడి ప్రజలకు ఉచిత విద్య, వైద్య సేవలు అందించిన మహనీయుడు శ్రీ సత్యసాయి బాబా అని

## అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- స్టూడియోలోని సౌకర్యాలను భట్టికి వివరించిన నాగార్జున
- తెలుగు సినిమా అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందన్న భట్టి
- సినిమా, మీడియా రంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తామని హామీ



హైదరాబాద్ : ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున ఆహ్వానం మేరకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమను ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోందని ఆయన స్పష్టం చేశారు. అన్నపూర్ణ స్టూడియోస్‌కు చేరుకున్న భట్టి విక్రమార్కకు నాగార్జున సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం స్టూడియో ఆవరణలో ఉన్న దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు విగ్రహానికి భట్టి పూలమాల వేసి నివాళులర్పించారు. స్టూడియోలోని ఆధునిక సాంకేతిక వనరులు, ఫిల్మ్ స్కూల్‌లో విద్యార్థులకు మిగతా..2లో

అక్షర విజేత

సోమవారం- 24 - నవంబర్- 2025

మొదటి పేజి తరువాయి

## టీమిండియా అంధుల మహిళల జట్టుకు ఏపీ మంత్రి నారా లోకేశ్ అభినందనలు

అదే సమయంలో, ఫైనల్‌లో చివరి వరకు పోరాడిన నేపాల్ జట్టును కూడా లోకేశ్ అభినందించారు. వారి పోరాట పటిమ ప్రశంసనీయమని తెలిపారు. ఈ మేరకు తన సందేశానికి అనే హ్యాష్‌ట్యాగ్‌ను జోడించారు. అసాధారణ ప్రతిభతో దేశం గర్వపడేలా చేసిన భారత జట్టుకు పలువురు ప్రముఖుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## ఈ నెల 28న అమరావతికి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ..

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేయనున్నారు. అమరావతిలోని సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయం సమీపంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ సహా మొత్తం 25 జాతీయ, ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకులకు చెందిన నూతన భవనాలు, అధికారుల నివాస సముదాయాలకు ఒకే వేదికపై నుంచి పునాది రాయి వేయనుండటం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారాయణ, నారా లోకేశ్ తదితరులు హాజరుకానున్నారు. రాజధానిని ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా, సీఆర్‌డీఏ ఇప్పటికే ఈ బ్యాంకులకు అవసరమైన భూములను కేటాయించింది. ఒకే రోజున ఇన్ని బ్యాంకుల భవనాలకు శంకుస్థాపన చేయడం ద్వారా అమరావతి అభివృద్ధికి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు నూతన ఉత్తేజం లభిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామం అమరావతి భవిష్యత్తుపై పెట్టుబడిదారులలో విశ్వాసాన్ని పెంచేందుకు దోహదపడుతుందని అంచనా వేస్తున్నారు.

## ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు : సత్యసాయికి సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పేదలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను, ప్రాణం నిలిపే వైద్య సేవలను అందించి ప్రజల హృదయాల్లో భగవంతుడిగా నిలిచిపోయారని ఆయన అన్నారు. పుట్టపర్తిలో ఆదివారం జరిగిన శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబా శత జయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. సత్యసాయి జన్మించి నడయాడిన ఈ నేల ఎంతో పవిత్రమైనదని, ప్రపంచ నలుమూలల నుంచి ప్రముఖులు ఈ వేడుకలకు హాజరుకావడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రజలలోనే భగవంతుడిని చూసి, ప్రేమతో వారిని గెలుచుకున్న గొప్ప వ్యక్తి సత్యసాయి అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆయన చేసిన నిస్వార్థ సేవలే ఆయన్ను దైవంగా పూజించేలా చేశాయని అన్నారు. బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి కోట్లాది మందిలో నేటికీ సజీవంగా ఉందని చెప్పారు. "ప్రేమతో ఏదైనా సాధించవచ్చని బాబా నిరూపించారు. ఆయన ఆత్మ మనందరిలోనూ ఉంది. మీ అందరిలోనూ ఆ స్ఫూర్తి కనిపిస్తోంది" అని ఆయన సభికులను ఉద్దేశించి అన్నారు. సత్యసాయి ట్రస్ట్ సేవలు కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా తమిళనాడు, కర్ణాటకతో పాటు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో విస్తరించడం అభినందనీయమని సీఎం పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీరు వంటి కీలక రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రత్యేకించి, ఉమ్మడి పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లాలో తీవ్రమైన తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజల దాహార్తిని తీర్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణలో ట్రస్ట్ సేవా కార్యక్రమాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని ఈ వేదికగా ఆయన కీలక ప్రకటన చేశారు.

## రైవాడ డ్యామ్‌లో పడవ బోల్తా.. ముగ్గురు మృతి

కేవలం ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు, గత ఈతగాళ్లు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాలింపు చర్యలు చేపట్టగా ఒకరి మృతదేహం లభించింది. మరో ఇద్దరి ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు పోలీసులు. అయితే, గల్లంతైన వారిని అధికారి గోవిందనాయుడు, అరసాడ ప్రదీప్, రాయగడ శరత్ గా గుర్తించారు. వారంతా సివిని గ్రామానికి చెందినవారిగా తెలుస్తోంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మరోవైపు బాధిత కుటుంబాలు, బంధుమిత్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

అందిస్తున్న శిక్షణా కార్యక్రమాల గురించి నాగార్జున ఆయనకు వివరించారు. ఈ పర్యటనలో భాగంగా భట్టి విక్రమార్క స్టూడియోలో ప్రదర్శించిన ఓ లఘు చిత్రాన్ని వీక్షించారు. అనంతరం ఫిల్మ్ స్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సినిమా, మీడియా, డిజిటల్, ఇతర సృజనాత్మక రంగాల్లో తెలంగాణ యువతకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

## తెలంగాణ డీసీసీలకు కొత్త అధ్యక్షులు

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్‌లో సంస్థాగత నియామకాల ప్రక్రియను అధిష్ఠానం పూర్తి చేసింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులను నియమిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. మొత్తం 33 జిల్లాలతో పాటు, 3 నగర కార్పొరేషన్లకు కూడా కొత్త అధ్యక్షులను నియమించారు. పార్టీ పరంగా హైదరాబాద్ నగరాన్ని మూడు జిల్లాలుగా పరిగణించి, ముగ్గురు డీసీసీ అధ్యక్షులను నియమించడం జరిగింది. కొత్తగా నియమితులైన వారిలో అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడుగా డాక్టర్ నరేశ్ జాదవ్, ఆసిఫాబాద్‌కు ఆత్రం సుగుణ, భద్రాద్రి కొత్తగూడెంకు తోట దేవీ ప్రసన్న, భువనగిరికి బీర్ల ఇల్లయ్య, గద్వాల్‌కు ఎమ్.రాజీవ్ రెడ్డి, హన్మకొండకు ఎంగల వెంకట రామ్ రెడ్డి, హైదరాబాద్‌కు సయ్యద్ ఖలీద్ సైపుల్లా, జగిత్యాలకు గజేంగి నందయ్య, జనగాంకు లఖావత్ దన్వంతి, జయశంకర్ భూపాలపల్లెకు భట్టు కరుణాకర్, కామారెడ్డికి మల్లిఖార్జున్ ఆలె, కరీంనగర్‌కు మాదేపల్లి సత్యం, కరీంనగర్ కార్పొరేషన్‌కు వి.అంజన్ కుమార్, ఖైరతాబాద్‌కు మొత రోహిత్ ముదిరాజ్, ఖమ్మంకు నూతి సత్యనారాయణ, ఖమ్మం కార్పొరేషన్‌కు దీపక్ చౌదరి, మహబూబాబాద్‌కు భూక్యా ఉమ, మహబూబ్‌నగర్‌కు ఎ. సంజీవ్ ముదిరాజ్, మంచిర్యాల్‌కు పిన్నింటి రఘునాద్ రెడ్డి, మెదక్‌కు శివనగరి ఆంజనేయులు గౌడ్, మేడ్చల్ మల్కాజ్ గిరికి తోటకూర వజ్రేష్ యాదవ్, ములుగుకు పైడాకుల అశోక్, నాగర్ కర్నూల్‌కు చిక్కుడు వంశీ కృష్ణ, నల్గొండకు పున్న కైలాశ్ నేత, నారాయణ్‌పేట్‌కు కొల్లుకుదురు ప్రశాంత్ కుమార్ రెడ్డి, నిర్మల్‌కు వేద్మ బొజ్జు, నిజామాబాద్‌కు కాట్పల్లి నాగేశ్‌రెడ్డి, నిజామాబాద్ కార్పొరేషన్‌కు బొబ్బిలి రామక, పెద్దపల్లి జిల్లాకు ఎమ్.ఎస్.రాజ్ ఠాకూర్, రాజన్న సిరిసిల్ల జిల్లాకు సంగీతం శ్రీనివాస్ అధ్యక్షులుగా నియమితులయ్యారు.

## 'నాసిన్' కేంద్రంలో ట్రైనీల ఇంటరాక్షన్ ప్రోగ్రామ్... ఉపరాష్ట్రపతితో కలిసి హాజరైన మంత్రి లోకేశ్

ఇది భారత పరోక్ష పన్నుల వ్యవస్థను ఎంతో సరళీకృతం చేసిందన్నారు. పన్ను ఎగవేతదారులను కఠినంగా అరికట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. సమాజ ప్రయోజనాల కోసం రూపొందించిన చట్టాలను కచ్చితంగా అమలు చేసినప్పుడే వాటి ఫలాలు ప్రజలకు అందుతాయని తెలిపారు. అధికారులు వ్యక్తిగత ప్రతిభ కంటే బృంద ప్రతిభకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సమష్టి కృషితోనే గొప్ప లక్ష్యాలను సాధించగలమని అన్నారు. నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి '%ఐ+ూ% కర్మయోగి' ప్లాట్‌ఫాం ఒక అద్భుతమైన వేదిక అని ప్రశంసించారు. వేగంగా మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవ్వాలని, నూతన సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని యువ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2024లో ఈ నాసిన్ ప్రాంగణాన్ని ప్రారంభించిన విషయాన్ని ఉపరాష్ట్రపతి గుర్తుచేశారు. అప్పటి నుంచి ఈ కేంద్రం కస్టమ్స్, జీఎస్టీ పరిపాలనలో దేశంలోనే ఒక ప్రముఖ శిక్షణా సంస్థగా మారిందని కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి దార్శనిక నాయకుల వల్లే బలమైన, ఆత్మనిర్భర్ భారత్‌కు పునాదులు పడ్డాయని, వారి స్ఫూర్తితో అధికారులు ముందుకు సాగాలని అన్నారు. అంతకుముందు నాసిన్ కేంద్రానికి చేరుకున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, మంత్రి లోకేశ్ కు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి కార్యదర్శి అమిత్ ఖరే, నాసిన్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## భారత్ ఒక హిందూ దేశం: ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్

ఢిల్లీ : భారత్ ఒక హిందూ సమాజమని, ఇది ఒక హిందూ దేశమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. ఆదివారం లక్నోలో జరిగిన 'దివ్య గీతా ప్రేరణ ఉత్సవ్' కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహన్ భగవత్ మాట్లాడుతూ.. భగవద్గీత బోధనలు ప్రతీ యుగానికి, ప్రతీ పరిస్థితికి మార్గనిర్దేశం చేస్తాయని అన్నారు. "ప్రస్తుతం సమాజంలో భౌతిక సంపద పెరుగుతున్నప్పటికీ, శాంతి, నైతికత, సంతృప్తి కొరవడుతున్నాయి. దీనికి పరిష్కారం మన సనాతన జీవన విలువలలోనే ఉంది," అని ఆయన అభిప్రాయపడ్డారు. సమస్యల నుంచి పారిపోకుండా, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని శ్రీకృష్ణుడు గీతలో బోధించారని గుర్తు చేశారు. భారతదేశ చరిత్రను ప్రస్తావిస్తూ, ఒకప్పుడు విశ్వగురువుగా వెలుగొందిన మన దేశంపై శతాబ్దాల పాటు దండయాత్రలు జరిగాయని, ఆలయాలను ధ్వంసం చేసి బలవంతపు మతమార్పిడులకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. "అయితే, ఆ దండయాత్రల రోజులు ఇప్పుడు పోయాయి. మనం అయోధ్య రామమందిరంపై కాషాయ పతాకాన్ని ఎగురవేశాం,"


## బంగాళాఖాతంలో 'సెన్యార్'... ముంచుకొస్తున్న తుపాను ముప్పు

మొదటి పేజి తరువాయి

బలపడనుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఈ తుపానుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) సూచించిన 'సెన్యార్' అనే పేరును ఖరారు చేయనున్నారు. అరబిక్ భాషలో 'సెన్యార్' అంటే 'సింహం' అని అర్థం. ఈ నేపథ్యంలో ఏపీ, తమిళనాడు, ఒడిశా, బెంగాల్ వంటి తీర ప్రాంత రాష్ట్రాలు అప్రమత్తమవుతున్నాయి. తుపాను గమనం, దాని ప్రభావంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

దశలవారీగా బలపడనున్న వ్యవస్థ

ప్రస్తుతం సుస్పష్టంగా కొనసాగుతున్న అల్పపీడన ప్రాంతం, పశ్చిమ-వాయవ్య దిశగా ప్రయాణిస్తూ నవంబర్ 24 నాటికి దక్షిణ బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు అంచనా వేస్తున్నారు. వాయుగుండంగా మారిన తర్వాత, కేవలం 48 గంటల వ్యవధిలోనే ఇది మరింత బలపడి తుపానుగా రూపాంతరం చెందుతుందని స్పష్టం చేశారు. తుపాను ఏర్పడే అవకాశాలు గణనీయంగా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాత, ఐఎండీ శనివారం ఒక ప్రత్యేక సందేశాన్ని జారీ చేసింది. ఇలాంటి హెచ్చరికలు జారీ చేయడం వాతావరణ శాఖ ప్రోటోకాల్‌లో ఒక భాగం. వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారుతున్నాయని చెప్పడానికి



ఇది ఒక సంకేతం.

అధికార యంత్రాంగం అప్రమత్తం

ఈ వాతావరణ మార్పులను తాము నిశితంగా గమనిస్తున్నామని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర తెలిపారు. ఈ వ్యవస్థ వాయుగుండంగా మారిన క్షణం నుంచి ప్రతి 6 గంటలకు ఒకసారి, తుపానుగా రూపాంతరం చెందిన తర్వాత ప్రతి 3 గంటలకు ఒకసారి ప్రత్యేక బులెటిన్లను విడుదల చేస్తామని ఆయన వివరించారు. దీనివల్ల ప్రజలను, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడానికి వీలవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఇవి ప్రాథమిక హెచ్చరికలు మాత్రమేనని, తుపాను తీరం దాటే ప్రదేశం, సమయంపై స్పష్టత రావడానికి మరికొంత సమయం పడుతుందని అన్నారు.

అండమాన్‌కు భారీ వర్ష సూచన

తుఫాను ప్రభావంతో నవంబర్ 22 నుంచి 27 వరకు అండమాన్, నికోబార్ దీవుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఈ సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. అల్పపీడన వ్యవస్థ బలపడే కొద్దీ గాలి వేగం మరింత పెరిగే ప్రమాదం ఉందని, అందువల్ల మత్స్యకారులు తక్షణమే సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే సముద్రంలో ఉన్నవారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తిరిగి రావాలని సూచించింది.

గమనంపై వీడని ఉత్కంఠ

ప్రముఖ ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్ వెదర్ కూడా ఈ వ్యవస్థ తుపానుగా మారుతుందని అంచనా వేసింది. అయితే, దాని మార్గంపై ఇప్పటికీ అనిశ్చితి నెలకొందని స్కైమెట్ చీఫ్ జి.పి. శర్మ పేర్కొన్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం, ఈ తుపాను తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తీరాలను వదిలిపెట్టి, పశ్చిమ బెంగాల్ లేదా బంగ్లాదేశ్ వైపు పయనించే అవకాశాలు ఉన్నాయని ఆయన విశ్లేషించారు. అయినప్పటికీ, బంగాళాఖాతంలో ఏర్పడే తుపానుల గమనాన్ని ముందుగా అంచనా వేయడం చాలా కష్టమని, అల్పపీడన వ్యవస్థ మరింత బలపడ్డాకే దాని మార్గంపై ఒక స్పష్టత వస్తుందని తెలిపారు. భారతదేశ ప్రధాన భూభాగంపై దాని ప్రభావం ఏ మేరకు ఉంటుందో చెప్పడానికి మరికొన్ని రోజులు పడుతుందని అధికారులు స్పష్టం

## మానవ రూపంలో అవతరించిన దేవుడు సత్యసాయి

మొదటి పేజి తరువాయి




దైవిక ఆలోచనలున్న వ్యక్తిగా బాబా ఉండేవారని తెలిపారు. 14 ఏళ్ల వయసులో, 1940 మే 23న, తన అసలు పేరు సత్యనారాయణ రాజును త్యజించి, తనను తాను 'సత్యసాయి'గా ప్రకటించుకున్నారని వివరించారు. దేవుళ్లు ఎక్కడో ఒకచోట అవతరిస్తారని, కానీ సత్యసాయి ఈ పవిత్ర భూమిని ఎంచుకున్నారని అన్నారు. చిత్రావతి నది ఒడ్డున ఉన్న పుట్టపర్తిని ఆధ్యాత్మిక, దైవిక కేంద్రంగా మార్చారని చంద్రబాబు ప్రశంసించారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే పంచ సూత్రాలతో సత్యసాయి బాబా ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 1960లో సత్యసాయి సంస్థల స్థాపనతో ఆయన సేవలు విస్తృత రూపాన్ని సంతరించుకున్నాయని గుర్తుచేశారు. విశ్వశాంతి, విశ్వమానవ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని బాబా ఆకాంక్షించారని, అందుకే దేశవిదేశాల నుంచి ఎందరో సంపన్నులు, ప్రముఖులు స్వచ్ఛందంగా పుట్టపర్తికి వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారని తెలిపారు. ఎక్కడా దొరకని ప్రశాంతతను వారు ఇక్కడ పొందారని చెప్పారు. సత్యసాయి బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి ఈ ప్రదేశమంతా నిండి ఉందని చంద్రబాబు అన్నారు. ప్రశాంతి నిలయాన్ని ఒక 'ఎనర్జీ సెంటర్' (శక్తి కేంద్రం)గా అభివర్ణించారు. సరిగ్గా 75 ఏళ్ల క్రితం ఇదే రోజున నిర్మించిన ప్రశాంతి నిలయం, ఆధ్యాత్మిక వేడుకలకు వేదికగా, భక్తుల కష్టనష్టాలకు పరిష్కార వేదికగా నిలిచిందని కొనియాడారు. 'మానవ సేవే మాధవ సేవ' అని విశ్వసించిన బాబా, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా తన సేవలను మరింత విస్తరించారని తెలిపారు. వైద్యం, విద్య, తాగునీరు, మానసిక సంతృప్తి వరకు ప్రతీదాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చారని అన్నారు. సత్యసాయి ట్రస్ట్ సేవలను వివరిస్తూ... 102 సత్యసాయి పాఠశాలల్లో 60,000 మంది విద్యార్థులు ఉచిత విద్యను పొందుతున్నారని, ట్రస్ట్ ఆధ్వర్యంలోని ఆసుపత్రుల ద్వారా ప్రతిరోజూ 3,000 మందికి వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులోని 1,600 గ్రామాల్లో రూ. 550 కోట్ల వ్యయంతో 30 లక్షల మందికి పైగా ప్రజల దాహార్తిని తీర్చారని, చెన్నై తాగునీటి ప్రాజెక్టు ఆధునికీకరణకు రూ. 250 కోట్లు ఖర్చు చేశారని వివరించారు. నేడు సత్యసాయి ట్రస్ట్ 140 దేశాల్లో 2,000 కేంద్రాలతో విస్తరించిందని, సత్యసాయి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ప్రపంచవ్యాప్తంగా 10 జోన్లలో సాయి తత్వాన్ని, సేవలను ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. సత్యసాయి సంస్థల్లో 7.50 లక్షల మంది సేవా సభ్యులు ఉండటం గర్వకారణమని అన్నారు. సత్యసాయి సేవలను ప్రపంచానికి చాటిచెప్పేందుకే రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలను నిర్వహిస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణలో కూడా అధికారికంగా శత జయంతి వేడుకలను నిర్వహిస్తున్నందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన అభినందించారు. ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి నారా లోకేశ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొని సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు.

## వందేమాతరం' ఆలాపనపై రగడ- స్కూళ్లలో తప్పనిసరి చేస్తానన్న యోగి

మొదటి పేజి తరువాయి

దీంతో ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలను ఇచ్చే నిర్ణయాన్ని కూడా ఉపసంహరించుకున్నారు.

తదుపరిగా భారత రాజ్యాంగ సభలో జవహర్?లాల్ నెహ్రూ 'ట్రూత్ విత్ డెస్టినీ' ప్రసంగం ఇచ్చారు. అనంతరం రాజ్యాంగ సభ వేదికగా సుచేతా కృపలానీ వందేమాతరం గేయాన్ని ఆలపించారు. అనంతరం కొందరు రాజ్యాంగ సభ సభ్యులు 'జనగణమన'ను ఆలపించారు. జాతీయ గేయం వందేమాతరాన్ని ఎవరిపైనా బలవంతంగా రుద్దలేమని సయ్యద్ హైదర్ అబ్బాస్ రిజ్వీ పేర్కొన్నారు. ముస్లింలు మనసారా 'సారే జహాన్ సే అచ్ఛా' గీతాన్ని పాడుతారన్నారు. వందేమాతరం స్థానంలో 'వందే ఈశ్వరం' అని పెడితే ఎవరూ అభ్యంతరం చెప్పరని ఆయన అభిప్రాయపడ్డారు.

1937లో కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది?

'వందేమాతరం' గేయాన్ని బంకిం చంద్ర ఛటర్జీ స్వరపరిచారు. దీన్ని తన 'ఆనందమఠం' నవలలో చేర్చారు. ఇది 1875 నవంబర్ 7న ప్రచురితమైంది. ఇందులో భారతమాతను దేవతగా అభివర్ణించారు. 1896లో కోల్‌కతాలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో తొలిసారిగా వందేమాతరాన్ని రవీంద్రనాథ్ ఠాగూర్ ఆలపించారు. దీంతో ఇది స్వాతంత్ర్య ఉద్యమంలో ఫేమస్ అయింది. నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సుభాష్ చంద్రబోస్, ఆచార్య నరేంద్ర దేవ్‌లతో కూడిన కమిటీ 1937లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి కీలక సిఫార్సుతో నివేదిక ఇచ్చింది. 'వందేమాతరం'లోని మొదటి రెండు చరణాలను మాత్రమే సంబంధితంగా ఉన్నాయని, వాటివల్ల ఎవరి మతపరమైన మనోభావాలు దెబ్బతినవని తెలిపింది. అయితే ముస్లిం లీగ్, కొన్ని ఇతర గ్రూపులు ఆ రెండు చరణాలలోని కొన్ని పద్యాలపై అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో వందేమాతర గేయంలోని మొదటి రెండు చరణాలనే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదించింది.

రాజ్యాంగ సభ, సుప్రీంకోర్టు ఏం చెప్పాయి?

వందేమాతర గేయం గురించి భారత రాజ్యాంగ సభలో విభేదాలు తలెత్తాయి. 1947 ఆగస్టు 14న రాత్రి భారత రాజ్యాంగ సభలో చర్చ జరిగింది. ఆ సమావేశం 'వందేమాతరం' ఆలాపనతో ప్రారంభమై, 'జన గణ మన'తో ముగిసింది. 1950 జనవరి 24న భారత రాజ్యాంగ సభలో రెండు గేయాలను ఆలపించారు. ఈ సందర్భంగా భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ కీలక ప్రకటన చేశారు. 'జన గణ మన' జాతీయ గీతంగా, 'వందేమాతరం' జాతీయ గేయంగా ఉంటాయని ప్రకటించారు. ఈ రెండింటికి సమాన గౌరవం లభిస్తుందని వెల్లడించారు. 1986లో కేరళలోని ఒక పాఠశాల కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. వందేమాతరాన్ని ఆలపించమని ఎవరినీ బలవంతం చేయరాదని తీర్పు చెప్పింది.

వందేమాతరం గురించి మహాత్మా గాంధీ ఏం చెప్పారు?

వందేమాతరం గురించి 1905లో మహాత్మా గాంధీ ఇలా రాసుకొచ్చారు. "నేడు లక్షలాది మంది వందేమాతరం పాడటానికి సమావేశమయ్యారు. నా అభిప్రాయం ప్రకారం ఇది మన జాతీయ గీతం హోదాను సాధించింది. నేను దాన్ని పవిత్రమైంది, భక్తిభరితమైంది, భావోద్వేగంతో కూడినదిగా భావిస్తున్నాను" అని భారత జాతిపిత పేర్కొన్నారు. వందేమాతరం గురించి 1936లో గాంధీజీ ఇలా రాసుకొచ్చారు. "మాతృభూమిపై అనేక విశేషణాలతో వందేమాతరం గేయాన్ని బంకించంద్ర ఛటర్జీ రాశారు. అందులో నేను అత్యంత స్వచ్ఛమైన జాతీయతా భావాన్ని చూశాను. హిందువుల కోసం రాసిన గేయంలా అది నాకు అనిపించలేదు" అని గాంధీజీ పేర్కొన్నారు.

వందేమాతరాన్ని ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?

వందేమాతరం గేయాన్ని ఆలపించడం ఇస్లామిక్ ప్రాథమిక సూత్రాలకు వ్యతిరేకమని ముస్లిం సమాజంలోని కొందరు వాదిస్తున్నారు. ఈ గేయంలో దుర్గాదేవి స్తుతి ఉందని వారు అంటున్నారు. వ్యక్తులు, వస్తువులను ముస్లింలు పూజించరని



యూపీలోని దేవ్‌బంద్ మతాధికారి ఖారీ ఇషాక్ గోరా తెలిపారు. ముస్లింలు షరియా చట్టం ఆదేశాలను పాటిస్తారని చెప్పారు. వందేమాతరం గేయంలోని పదాలతో, ఇస్లామిక్ సూత్రాలకు పొంతన కుదరదని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ జియావుర్ రెహమాన్ బర్క్ తెలిపారు. జన గణ మనను తాము హృదయపూర్వకంగా పాడుతామన్నారు.


జాతీయ గీతం, జాతీయ గేయం మధ్య వ్యత్యాసం!

జన గణ మన అనేది దేశ జాతీయ గీతం. దీన్ని ఆలపించడానికి 52 సెకన్ల సమయం పడుతుంది. అయితే వందేమాతరాన్ని ఆలపించడానికి 65 నుంచి 68 సెకన్ల టైం పడుతుంది. ఈ రెండు కూడా దేశభక్తి భావాన్ని వ్యక్తీకరిస్తాయి. జన గణ మనను రవీంద్రనాథ్ ఠాగూర్ రాశారు. దాన్ని పాడేటప్పుడు నిలబడి ఉండటం చాలా అవసరం. అయితే జాతీయ గేయాన్ని పాడేటప్పుడు అటువంటి ప్రొటోకాల్ లేదు.

బీజేపీ నేతలకు వందేమాతరం సరిగ్గా రాదు : అఖిలేశ్, సమాజ్‌వాదీ పార్టీ అధినేత

"జాతీయ గేయం వందేమాతరం, జాతీయ గీతం జనగణమనలను నిర్బంధంగా ఆలపించేలా ఎవరిపైనా మనం ఒత్తిడి చేయలేం. అందుకు రాజ్యాంగం అనుమతించదు.

## పేదలకు హైడ్రా.. పెద్దలకు విత్‌డ్రా




రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసమే పనిగా పెట్టుకున్నది. ఈ రెండేండ్ల రేవంత్‌రెడ్డి పాలనను చూస్తే ఈ విషయం మనకు అవగతమవుతుంది. గత పదేండ్లలో కట్టుడు దిశగా కేసీఆర్ ప్రభుత్వం ముందుకెళ్లగా, ఈ రెండేండ్లలో కాంగ్రెస్ సర్కార్ మాత్రం కూల్చుడు దిశగా పరుగులు పెడుతున్నది. రాష్ట్రంలో విధ్వంసం సృష్టించడానికే రేవంత్ ప్రభుత్వం హైడ్రాను తీసుకొచ్చింది. పెద్దలను వదిలిపెట్టి పేదల గూళ్లను కూల్చే కార్యక్రమాన్ని ముందట వేసుకున్నది. కాయకష్టం చేసుకొని పైసాపైసా కూడబెట్టి, లోన్లు తీసుకొని నిర్మించుకున్న పేదల ఇండ్లను సెలవు రోజుల్లో కూల్చేయడం దారుణం. ఇలాంటి దుర్మార్గాలను బీఆర్‌ఎస్ ఎన్నోసార్లు అడ్డుకున్నది. బాధితుల పక్షాన పోరాడింది. నాడు ఎమర్జెన్సీ పేరుతో దేశ ప్రజలను ఇందిరమ్మ ఇబ్బందులకు గురిచేసింది. అలాగే నేడు ఇందిరమ్మ రాజ్యం పేరిట రేవంత్ రెడ్డి కూడా నిరుపేదలను నానా ఇబ్బందులు పెడుతున్నారు. పేద ప్రజలకు కూడు, గూడు లేకుండా చేస్తున్నారు. కనీసం కోర్టులకు వెళ్లే సమయమూ ఇవ్వకపోవడం శోచనీయం. కొందరు స్టే ఆర్డర్లు తెచ్చుకున్నా రేవంత్ సర్కార్ లెక్కచేయడం లేదు. అమీన్‌పూర్ ప్రాంతానికి చెందిన మధుసూదన్ అనే వ్యక్తి 2013లో స్థలం కొని ఇల్లు నిర్మించుకున్నారు. కానీ, అన్ని అనుమతులున్న ఆ ఇంటిని హైడ్రా అధికారులు కూలుస్తామన్నారు. ఆయన వెంటనే హైకోర్టుకు పోయిండు. అదే సమయంలో తన ఇల్లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని తెలిసి స్వయానా ముఖ్యమంత్రి సోదరుడు హైకోర్టుకు పోయిండు. సామాన్యుడైన మధుసూదన్‌తో పాటు ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డికి కూడా కోర్టు స్టే ఇచ్చింది. వాళ్ల ఇండ్లను కూల్చొద్దని చెప్పింది. అయినా హైడ్రా అధికారులు మధుసూదన్ ఇంటిని కూల్చేశారు. ఆయనతోపాటే స్టే ఆర్డర్ తెచ్చుకున్న ముఖ్యమంత్రి సోదరుడి ఇంటిని మాత్రం ముట్టుకోలేదు. పేదలకు ఒక నీతి.. పెద్దలకు మరో రీతి. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదే. ఈ మధ్య చాంద్రాయణగుట్ట పరిధిలో పరీక్షలు జరుగుతుండగానే ఓ మైనారిటీ స్కూల్‌పైకి బుల్డోజర్లు దూసుకెళ్లాయి. అధికారులు నిర్దాక్షిణ్యంగా విద్యార్థులను బయటికి వెళ్లగొట్టారు. పరీక్షలు జరుగుతున్నాయని మొరపెట్టుకున్నా వినిపించుకోకుండా కూల్చేశారు. ఓవైసీకి చెందిన ఓ కళాశాల కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలోనే ఉంది. కానీ, విద్యాసంవత్సరం మధ్యలో కూల్చితే విద్యార్థుల చదువులు ఆగమవుతాయని హైడ్రా కమిషనర్ సాకులు చెప్పారు. అంటే ముఖ్యమంత్రితో సన్నిహితంగా ఉండే ఓవైసీ కాలేజీ విద్యార్థుల చదువులే డిస్ట్రబ్ అవుతాయా? ఇతర విద్యార్థుల చదువులకు విలువ లేదా? ఇలా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ఇబ్బంది పడుతున్న అనేక వర్గాలతో పాటు హైడ్రా బాధితుల తరఫున ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్ పార్టీ పోరాడుతున్నది. ప్రశ్నించే గొంతుకకు మద్దతుగా నిలవాలి. బీఆర్‌ఎస్ పార్టీని, కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాల్సిన అవసరం ఉంది. ఇకపై ఎక్కడ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు రాకుండా చేయాలి. కాంగ్రెస్ సర్కార్‌ను తరిమి తరిమి కొట్టాలి. అప్పుడే ఈ విధ్వంసం ఆగుతుంది.

# సంపాదకీయం

## ఇది జ్యుడీషియల్ యారగన్సీ కాదా

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపించే బిల్లులను ఆమోదించడానికి గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు ఉండాలా? వద్దా? అన్న విషయంలో గత కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తాజా తీర్పుతో తాత్కాలికంగా తెరపడింది. గవర్నర్లు, రాష్ట్రపతికి సుప్రీంకోర్టు గడువు విధించజాలదని చెబుతూనే... బిల్లుల ఆమోదంలో అసాధారణ జాప్యం జరిగినప్పుడు పరిమిత స్థాయిలో న్యాయస్థానం జోక్యం చేసుకోవచ్చునని తాజా తీర్పులో పేర్కొన్నారు. దీంతో కర్ర విరగలేదు%-% పాము చావలేదు అన్నట్టుగా వ్యవహారం తయారైంది. బిల్లుల ఆమోదంలో కొంత మంది గవర్నర్లు రాజ్యాంగ స్ఫూర్తితో వ్యవహరించడం లేదన్న కారణంగా ఈ అంశంపై చాలాకాలంగా వివాదం నెలకొంది. రాష్ట్రాలలో స్వపక్షం అధికారంలో ఉన్నప్పుడు ఒకలా %-% ప్రతిపక్షం అధికారంలో ఉన్నప్పుడు మరోలా గవర్నర్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శ ఎప్పటి నుంచో ఉంది. గవర్నర్ల వ్యవస్థ దుర్వినియోగమవుతోందని, ఆ వ్యవస్థను రద్దు చేయాలని కూడా ప్రతిపక్షాలు చాలా సందర్భాలలో డిమాండ్‌ను లేవనెత్తాయి. ఈ నేపథ్యంలోనే తమిళనాడు ప్రభుత్వం ఆ రాష్ట్ర గవర్నర్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దానిపై గవర్నర్లతోపాటు రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చింది. దీనిపై అభ్యంతరం తెలుపుతూ రాష్ట్రపతి కార్యాలయం 14 ప్రశ్నలను సుప్రీంకోర్టుకు సంధించింది. కేంద్రం కూడా గొంతు కలిపింది. ఫలితమే రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తాజా తీర్పు! మన న్యాయ వ్యవస్థ కొన్ని సందర్భాలలో పరిణతి ప్రదర్శిస్తుండగా, మరికొన్ని సందర్భాలలో దూకుడుగా వ్యవహరిస్తోంది. కొన్ని కేసుల విచారణ సందర్భంగా న్యాయమూర్తులు చేస్తున్న వ్యాఖ్యలు 'జ్యుడీషియల్ యారగన్సీ'ని తలపిస్తున్నాయి. తాజా తీర్పుతో గవర్నర్లు%-%రాష్ట్రాలకు మధ్య వివాదాలు కొనసాగుతూనే ఉంటాయి. ఏ విషయంలోనైనా 'గడువు' అనేది ఉండాలన్నది జనాభిప్రాయం. మనం రోగాలకు వాడే మందులకు కూడా గడువు ఉంటుంది కదా! కాలమాన పరిస్థితులను బట్టి ప్రభుత్వాలు చట్టాలు చేస్తాయి. అలాంటప్పుడు వాటిని నిరవధికంగా పెండింగ్‌లో పెడితే ప్రజలకు ప్రయోజనం ఉండదు కదా! సరైన సమయంలో సరైన మందు వాడినప్పుడే రోగం నయమవుతుంది. రాజ్యాంగం ప్రకారం గవర్నర్లకు%-%రాష్ట్రపతికి గడువు విధించే అధికారం న్యాయ వ్యవస్థకు లేకపోవచ్చు. అలాగని ఎవరికి వారు చేతులు ముడుచుకొని ఉండిపోతే ప్రజా ప్రయోజనాలు ఏంకావాలి? రాజ్యాంగ వ్యవస్థలలో భాగమైన రాష్ట్రపతికి గడువు విధించే అధికారం న్యాయ వ్యవస్థకు లేని పక్షంలో... అదే రాజ్యాంగంలో మరో భాగమైన లెజిస్లేచర్ విషయంలో మరోరకంగా ఉత్తర్వు ఎలా ఇవ్వగలరు? తమకు అధికారం లేదని చెప్పడం వరకు ఆక్షేపణ ఉండదు కానీ, అదే సమయంలో ప్రస్తుత సమస్యను అధిగమించడానికి పార్లమెంటులో చట్టం చేయాలని లేదా రాజ్యాంగ సవరణ చేయాలని సుప్రీంకోర్టు సూచించి ఉంటే బాగుండేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. దీనివల్ల బాధిత పక్షానికి ఎంతో కొంత ఉపశమనం లభించి ఉండేది. 'గడువు' అనేది ఒక అనివార్యంగా ఉండాలా? లేదా? అన్నది ఎప్పుడు తేలాలి? వాహనాల వినియోగానికి కూడా గడువు విధిస్తున్నాము కదా! కాలం చెల్లిన ఎన్నో చట్టాలను ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం రద్దు చేసింది కదా! అదే విధంగా గవర్నర్లకు, రాష్ట్రపతికి గడువు విధిస్తూ చట్టం చేయవచ్చు కదా! ఈ విషయంలో సుప్రీంకోర్టు మౌనంగా ఉన్నందునే రాజకీయ పార్టీలు సహజంగానే ఆ అంశం జోలికి వెళ్లవు. ఇదే సుప్రీంకోర్టు కొద్ది రోజుల క్రితం పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడానికి తెలంగాణ శాసనసభ స్పీకర్‌కు గడువు ఎలా విధించింది? స్పీకర్లు రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన వ్యవస్థలకు అధిపతులే కదా? గవర్నర్లు, ఆ మాటకొస్తే న్యాయమూర్తులకు జీతభత్యాలు చెల్లించాలన్నా అవే చట్టసభలు ఆమోదించాలి కదా! తెలంగాణ శాసనసభ స్పీకర్‌కు గడువు విధించడంతో అయిపోలేదు. ఈ అంశంపై విచారణకు వచ్చిన కోర్టు ధిక్కరణ పిటిషన్ సందర్భంగా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు జ్యుడీషియల్ యారగన్సీని గుర్తుకు తెస్తున్నాయి. 'మా ఆదేశాలు అమలు చేస్తారా లేదా? కొత్త సంవత్సరం రోజున ఎక్కడ ఉండాలో... అంటే జైల్లో ఉంటారో బయట ఉంటారో తేల్చుకోండి' అని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ఉద్దేశించి కఠినంగా వ్యాఖ్యానించింది. గవర్నర్‌కు గడువు విధించే అధికారం లేనప్పుడు లెజిస్లేచర్ అధిపతికి గడువు విధించడంతోపాటు కోర్టు ధిక్కారం కింద జైలుకు పంపే అధికారం న్యాయ వ్యవస్థకు ఉంటుందా? అన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది.

## అటు విధ్వంసం... ఇటు విషప్రచారం!



చంద్రబాబు పెంపుడు మీడియా అవాకుల గురించీ, ఆయన ఆస్థానంలోని పెయిడ్ చిలుకల చెవాకుల గురించీ తెలుగు నాట తెలియనివారి సంఖ్య తక్కువగానే ఉంటుంది. ఏపీలోని కూటమి ప్రభుత్వ పాలనా వైఫల్యాల పుట్ట పగులుతున్నకొద్దీ... యెల్లో మీడియా దురద రోగం మరింత ముదిరి వికృతరూపం దాలుస్తున్నది. రాజకీయ రంగుటద్దాలను తొలగించి నిష్పాక్షిక దృష్టితో ప్రస్తుత ఆంధ్ర రాష్ట్ర పరిస్థితులను గమనించండి. ఎటు చూస్తే అటు చీకటి. వికసిత జీవితాల విధ్వంసం. రాష్ట్రానికి జీవనాడి వంటి వ్యవసాయ రంగం కకావికలైన దృశ్యం కనిపిస్తుంది. అపురూపంగా పెంచుకున్న అరటి తోటల్ని దున్నేస్తున్నారు రైతులు. ఏం చేస్తారు మరి? టన్నుకు పది పన్నెండు వేలన్నా వస్తేనే... పెట్టిన ఖర్చు గిట్టుబాటవుతుంది. వెయ్యి రూపాయల కంటే ధర పలకని దుర్మార్గ పరిస్థితి నేడు దాపురించింది. జగన్ హయాంలో ఇరవై నుంచి ముప్పై వేలు పలికిన స్వర్ణయుగాన్ని గుర్తుచేసుకుంటూ రైతులు కన్నీళ్లు పెడుతున్నారు. ఆ రోజుల్లో రాయలసీమ నుంచి ఢిల్లీ నగరం దాకా పరుగెత్తిన ప్రత్యేక అరటి రైళ్ల దృశ్యాలను జ్ఞాపకం చేసుకుంటున్నారు. విదేశాలకు కూడా ఎగుమతి చేసి లాభాలార్జించిన నాటి వైభవం ఇంకా వారి మనోఫలకాల్లో మెరుస్తూనే ఉన్నది. ఇప్పుడెందుకీ దుర్గతి? పత్తి పంటనూ దున్నేస్తున్నారు. పలనాటి రైతు విలవిల్లాడు తున్నాడు. సర్కారు నిర్లక్ష్యం, ప్రకృతి వైపరీత్యాల జమిలి దాడితో పత్తి రైతులు చిత్తయిపోయారు. అధిక వర్షాలు, తుపాను దెబ్బకు తేమ శాతం పెరిగింది. కొనుగోలుదారులెవరూ ముందుకు రావడం లేదు. కాటన్ కార్పొరేషన్ కళ్లప్పగించి చూస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వానికి దూది పువ్వుల దుఃఖం చెవి కెక్కడం లేదు. ఈ సీజన్‌లో అన్ని పంటల పరిస్థితీ అంతే. గిట్టుబాటు ధరల్లేక ఉల్లి పంటను దున్నేసిన వార్తలను చదవాల్సి వచ్చింది. గుండెజారిన ఉల్లి రైతుల ఆత్మహత్యలు కూడా రిపోర్టయ్యాయి. టమాటా రైతుల కన్నీటి పాట ఈ యేడు కూడా కర్నూలు జిల్లా నుంచి వినపడుతూనే ఉన్నది. ధరలు పతనమై మామిడి, చీనీ రైతులు కష్టాల పాలయ్యారు. జగన్ హయాంలో అమలు చేసిన పంటల బీమా పథకాన్ని కూటమి సర్కార్ ఎగరగొట్టింది. ప్రకృతి దయాదాక్షిణ్యాలకు వ్యవసాయరంగాన్ని వదిలేసింది. ధరల స్థిరీకరణ నిధి, మార్కెట్‌లో సర్కార్ జోక్యం వంటి మాటలే ఇప్పుడు వినిపించడం లేదు. తుపానుతో దెబ్బతిన్న వరి రైతుల బాధ అరణ్య రోదన. ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేది లేదు. రంగుమారిన ధాన్యానికి గిట్టుబాటు ధర ఇచ్చి కొన్నదీ లేదు. పెట్టుబడి సాయాన్ని ఒక సంవత్సరం ఎగవేసి రెండో సంవత్సరానికి అత్తెసరుతో సరిపెట్టారు. వ్యవసాయ రంగం పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ముఖ్యమంత్రి గారు ఏం చేస్తున్నారయ్యా అనే అనుమానం రాకుండా ఉండదు. ఆయనేం ఖాళీగా లేరు. ఎన్ని పనులు ఉన్నప్పటికీ తాను వ్యవసాయరంగం గురించి ఆలోచనలు చేస్తూనే ఉన్నానని కడప జిల్లాలో రైతులతో జరిపిన ముఖా ముఖిలో ఆయన చెప్పుకున్నారు. రాష్ట్రంలో వీస్తున్న గాలులు ఏ దిశలో ప్రయాణిస్తున్నాయో, ఆ గాలుల క్వాలిటీ ఏమిటో, అందులో ఏమేమి తెగుళ్లున్నాయో, అవి ఎంత దూరం ప్రయాణిస్తాయో, ఏ పంటల మీద దాడి చేస్తాయో అనే విషయాన్ని తాను ఎనలైజ్ చేస్తున్నట్టు రైతులకు అభయమిచ్చారు. ఆ తెగుళ్ల సంగతి, పురుగుల సంగతి తెలిస్తే రైతుకు ఏ భయం ఉండదని చెప్పారు. అంతేగాక భూమిలో తేమ ఎంత ఉంది, ఎండ ఎంత తగులుతుంది అనే విషయాలను కూడా ఆయన అధ్యయనం చేస్తున్నట్టు చెప్పారు. ఈ రకమైన టెక్నాలజీ డెవలప్‌మెంట్‌పై తాను దృష్టి పెట్టినందువల్ల పంటల బీమా గురించి, మార్కెట్ జోక్యం గురించి, పెట్టుబడి సాయం గురించి, ఇన్‌పుట్ సబ్సిడీ వంటి చర్యల గురించి అడగొద్దనేది ఆయన ఉద్దేశం కాబోలు! రాష్ట్ర రైతాంగంతోపాటు భూవసతి లేని వ్యవసాయ కూలీలను కూడా ప్రభుత్వం కష్టాల కొలిమిలోకి నెట్టింది. ఈ%-%కేవైసీలు లేవన్న నెపంతో దాదాపు 16 లక్షల మంది ఉపాధి కూలీల జాబ్ కార్డులను రద్దు చేసింది. ఇది ఆ పథకం నిబంధనలకు విరుద్ధం. గ్రామసభలో నిర్ధారణ చేసుకోకుండా జాబ్ కార్డులను రద్దు చేయడానికి వీల్లేదు. అయినా ఎడాపెడా రద్దు చేస్తున్నారు. అటు వ్యవసాయం గిట్టుబాటు కాకుండా, ఇటు ఉపాధి హామీ ఆసరా లభించకుండా ఉద్దేశపూర్వకంగా చేసి ఒక విస్తారమైన చీప్ లేబర్ మార్కెట్‌ను రైతు%-%కూలీల్లో సృష్టించే కుతంత్రంతో చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తున్నది. ప్రైవేటీకరణ ఖడ్గాన్ని యథేచ్ఛగా ప్రయోగిస్తున్న బాబు సర్కార్ ఇప్పుడు పేదలకు అసైన్ చేసిన 34 లక్షల ఎకరాల భూములపై కూడా కన్నేసింది. పేదల దగ్గర నుంచి ఆ భూముల్ని లాక్కొని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం కోసం ఆదరాబాదరా ఆర్డినెన్స్‌ను జారీచేసే ప్రయత్నాల్లో ఉన్నట్టు సమాచారం. నిరుపేదలైన అసైనీలకు ఉపయోగపడే విధంగా ఇరవయ్యేళ్ల తర్వాత వారు ఆ భూముల్ని అవసరార్థం అమ్ము కునే విధంగా జగన్ ప్రభుత్వం ఫ్రీహోల్డ్ ఇచ్చింది. దీనివల్ల తొమ్మిదిన్నర లక్షలమంది అసైనీలకు లబ్ధి జరిగింది. పేద రైతులకు లబ్ధి జరిగితే పెత్తందారీ సర్కార్‌కు నిద్రపట్టదు కదా! కాకుల్ని కొట్టి గద్దల్ని మేపడం దాని పాలసీ. అందుకే అధికారంలోకి వచ్చీరావడంతోనే యెల్లో మీడియా బాకా ద్వారా ఫ్రీహోల్డ్ స్కీమ్‌పై దుష్ప్రచారాన్ని ఊదరగొట్టి, ఆ భూముల్ని నిషేధిత జాబితాలో పెట్టారు. ప్రభుత్వ రంగంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రారంభించిన మెడికల్ కాలేజీలను 'పీపీపీ' ముసుగేసి ప్రైవేటీకరించ డానికి ఇప్పటికే బాబు సర్కార్ తెగబడింది. దీనిపై జనంలో తీవ్ర వ్యతిరేకత మొదలయ్యాక మాట మార్చి ప్రైవేట్ వాళ్లకు అప్పగించినా నియంత్రణ మాత్రం సర్కారుకే అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు, అదెలా సాధ్యమో తెలియదు. ఇక ప్రభుత్వం ఉచితంగా అందించాల్సిన సేవలను కూడా ప్రైవేటీ కరించే ప్రయత్నాల్లో ఉన్నట్టు సమాచారం. ప్రభుత్వ సేవలు ఏవీ ఉచితం కాదని గతంలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు చెప్పేవారు. ఇప్పుడు దాన్ని అమల్లోకి తెచ్చే సన్నాహాల్లో ఉన్నారు. ఇక విద్యా, వైద్య రంగాల్లో జగన్ సర్కార్ తెచ్చిన సంస్కరణలు, వెచ్చించిన నిధులు పేద, మధ్యతరగతి వర్గాల్లో ఎన్నో ఆశలు నింపాయి. వారి ఆశల్ని కూటమి సర్కార్ అడియాసలు చేసింది. అక్కడా ప్రైవేటీకరణ మంత్రాన్నే జపిస్తున్నది. నాణ్యమైన విద్యను ఎంత ఖరీదైనా సరే కొనుక్కోవాల్సిందే. అవసరమైన వైద్యం అంగడి సరుకు మాత్రమే! ఇదీ బాబు విధానం. విశాఖ ఉక్కుపై ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలేమిటి? ఇప్పుడు బాబు మాట్లాడుతున్నదేమిటి? విశాఖ ఉక్కు తెల్ల ఏనుగుగా మారిందని ఆయనీ మధ్యనే ఈసడించుకున్నారు. కార్మికులు పనిచేయట్లేదని అభాండాలు వేశారు. ఉక్కు ఫ్యాక్టరీ లాభాల్లోకి రావడానికి అవసరమైన సొంత గనుల కేటాయింపు విషయాన్ని దాటవేశారు. ఢిల్లీలో తెలుగుదేశం ఎంపీలు మాత్రం మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీకి సొంత గనులు కేటాయించేందుకు రాయ బారాలు నడుపుతున్నారు. అంతేకాదు విశాఖ పోర్టును దెబ్బ తీసే విధంగా ఆ స్టీల్ ఫ్యాక్టరీ సొంత రేవును కూడా నిర్మించుకుంటోంది. మిట్టల్ స్టీల్ కోసమే ఉద్దేశపూర్వకంగా ఆంధ్రుల సెంటి మెంట్‌తో ముడిపడిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని దెబ్బ తీస్తున్నారని వస్తున్న ఆరోపణలు నిజమేనని నమ్మవలసి వస్తున్నది. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కూడా 'పీ%-%4' అనే పేరుతో ప్రైవేటీకరించే విపరీత చర్యకు కూటమి సర్కార్ తెగబడింది. ఈ దేశ సంపదలో పేద ప్రజలు హక్కుదారులు కాదు, కేవలం యాచకులు మాత్రమేననేది ఈ 'పీ%-%4' పథకంలో అంతర్లీనంగా ప్రవహించే ఫిలాసఫీ. ఇది కచ్చితంగా రాజ్యాంగ వ్యతిరేక ఆలోచన. బలహీన వర్గాల మహిళల ఆత్మ గౌరవాన్ని నిల బెట్టడం కోసం వారి పేర్లతో 30 లక్షల ఇళ్ల పట్టాలు కేటాయిం చింది జగన్ ప్రభుత్వం. అందులో తొమ్మిది లక్షల పైచిలుకు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించింది. చివరి దశ నిర్మాణంలో ఉన్న 3 లక్షల ఇళ్లను పూర్తిచేసి చంద్రబాబు సర్కార్ తామే వాటిని నిర్మించినట్టు ప్రచారం చేసుకొని మొన్ననే లబ్ధిదారులకు అప్పగించింది. ఈ పదిహేడు మాసాల పాలనలో ఒక్క సెంటు భూమి కూడా పేదలకు ఇవ్వకుండా మూడు లక్షల ఇళ్లను పూర్తిచేయడం నిజంగా ప్రపంచ వింతే! అంతటితో ఆగ లేదు. ఇరవై లక్షల ఇళ్లను ఇవ్వాలనుకుంటున్నామని, అందులో మూడు లక్షలు ఇప్పటికే అప్పగించామని కూడా చంద్రబాబు చెప్పారు. ఇవి ఎక్కడ నుంచి వచ్చాయి? జగన్ సర్కార్ భూమిని సేకరించి ప్లాట్లు వేసి, పట్టాలిచ్చి నిర్మాణాలను ప్రారంభించినవి కావా? రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా ఉన్నదని నిపుణులు చెబుతున్నారు. పదిహేడు మాసాల్లో రెండున్నర లక్షల కోట్ల అప్పులు చేశారు. ఇది జాతీయ రికార్డు. ఒకపక్క విద్యా, వైద్య రంగాలతో సహా సమస్తాన్ని ప్రైవేటీకరిస్తూ ప్రజల కిచ్చిన హామీలను ఎగవేస్తున్న

## బీసీ రిజర్వేషన్ల పెంపు ఓ బూటకం!



అనుకున్నట్టే అయింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వ్యవహారాన్ని పార్టీ స్థాయికి దిగజార్చింది. చట్టబద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వలేమని మంత్రి పొంగులేటి ఇటీవల తేల్చిచెప్పారు. వ్యవహారం కోర్టులో ఉన్నదన్న సాకుతో పంచాయతీ ఎన్నికలను పాత రిజర్వేషన్ విధానంలో నిర్వహించడానికే నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం జీవో కూడా విడుదల చేసింది. అదేమంటే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే ఆలోచన చేస్తున్నామని చెప్పుకొంటున్నారు. వాస్తవానికి ఇది ఊహించనిదేం కాదు, అసెంబ్లీ తీర్మానంతోనో, ఆర్డినెన్స్‌తోనో, రాష్ట్రస్థాయిలో చట్టం చేస్తేనో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడమనేది సాధ్యం కాదని కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ నాయకులకు తెలియని విషయం కాదు. కానీ, ప్రజలకు మాయమాటలు చెప్పి, మోసం చేయడం వాళ్లకు వెన్నతో పెట్టిన విద్య కదా! విద్య అయినా, ఉద్యోగాలైనా, రాజకీయాలైనా రిజర్వేషన్ల వ్యవహారంలో అత్యంత కీలకమైన విషయం ఇంద్రా సహానీ కేసులో సుప్రీంకోర్టు విధించిన 50 శాతం పరిమితి. ప్రస్తుతం తెలంగాణలో ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. బీసీలకు అటూ ఇటుగా 27 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. రిజర్వేషన్ గణాంకాలు కొంత సంక్లిష్టంగా ఉన్నా సుప్రీంకోర్టు విధించిన పరిమితికి లోబడే అమలవుతున్నాయి. అయితే, కాంగ్రెస్ చెప్తున్నట్టు బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచితే అప్పుడు రిజర్వేషన్లు 50 శాతం పరిధిని దాటిపోతాయి. ఇది సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధం. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా బీసీలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 33 శాతానికి పెంచుతూ చట్టం చేసింది. అయితే, దీనిపై కొందరు కోర్టుకు వెళ్లడం, సుప్రీంకోర్టు 50 శాతం పరిమితి దాటవద్దని స్పష్టం చేయడంతో అది అక్కడితో ఆగిపోయింది. ఇప్పుడు కూడా జరిగేది అదే. మొన్నటికి మొన్న మహారాష్ట్రలో స్థానిక ఎన్నికలకు సంబంధించి కూడా సుప్రీం కోర్టు 50 శాతం పరిమితి దాటాకూడదని పునరుద్ఘాటించింది. బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేయాలి. దీనికోసం రాజ్యాంగ సవరణ చేయాలి. అందుకు కేంద్రం సహకరించాలి. ఒకవేళ కేంద్రం రాజ్యాంగ సవరణ చేసినా దాన్ని సుప్రీంకోర్టు ఆమోదించాలి. అలా కాకుండా అంటే సుప్రీంకోర్టు సూచించిన 'ట్రిపుల్ టెస్ట్'ను పాసయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించి రిజర్వేషన్లు సాధించాలి. దొక్కటే మార్గం తప్ప, వేరే మార్గం అంటూ ఏదీ లేదు. లేదా కాంగ్రెస్ వాదనను బట్టి తెలంగాణ ప్రభుత్వం చేసిన చట్టాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలి. అలా చేస్తే ఆ చట్టం న్యాయ సమీక్ష కిందకు రాదనేది కాంగ్రెస్ వాదన. కానీ, ఏ చట్టమైనా, అది 9వ షెడ్యూల్‌లో ఉన్నా కూడా అది రాజ్యాంగ విరుద్ధమైనదని భావిస్తే న్యాయ సమీక్షకు వెళ్లాల్సిందే, 9వ షెడ్యూల్‌లో ఉన్న చట్టాలను కూడా సమీక్షించే అధికారం తమకు ఉన్నదని సుప్రీం కోర్టు 2007లో 'ఐఆర్ కోయెలో వర్సెస్ తమిళనాడు' కేసులో స్పష్టం చేసింది. అంటే, కాంగ్రెస్ చేస్తున్న వాదన బూటకం అని అర్థం చేసుకోవాలి. బీసీలకు రిజర్వేషన్ పెంపుపై కాంగ్రెస్ చేస్తున్నదంతా ఉత్తుత్తి హంగామానే అని చిన్న పిల్లాడికైనా అర్థమవుతుంది. మొదట అసెంబ్లీలో తీర్మానం చేసింది. ఆ తర్వాత చట్టం చేసి గవర్నర్‌కు పంపించింది. గవర్నర్ ఆమోదం తెలిపే అవకాశం లేకపోవడంతో మళ్లీ ఆర్డినెన్స్‌తో రిజర్వేషన్లను పెంచుతామని ప్రకటించింది. మళ్లీ చట్టం చేసి కేంద్రానికి పంపించింది. ఆ తర్వాత రిజర్వేషన్ల పెంపు కోసం జీవో 9 జారీచేసింది. ఒక జీవోతోనే రిజర్వేషన్లను పెంచే అవకాశం ఉంటే ఇంత హంగామా ఎందుకు చేసినట్టు? ప్రజలకు ఇది అర్థం కాదని కాంగ్రెస్ భావించిందా? తీరా ఇప్పుడు చేతులెత్తేసి, కోర్టు పేరు చెప్పి పాత విధానంలోనే ఎన్నికల నిర్వహణకు సిద్ధమైంది. కాంగ్రెస్‌కు బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ముందు ప్రత్యేక కమిషన్‌తో రాష్ట్రంలో బీసీల సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులను సమగ్రంగా అధ్యయనం చేయించాలి. బీసీల్లో ఏయే కులాలు విద్యాపరంగా, రాజకీయ పరంగా వెనుకబడ్డాయో గుర్తించాలి. పూర్తి వివరాలతో నివేదిక రూపొందించాలి. ఆయా వర్గాలకు ఎంత మేర రిజర్వేషన్ ఇవ్వాలనేది స్పష్టంగా పొందుపర్చాలి. అలా చేయడం వల్ల ఏ విధంగా లబ్ధి పొందుతాయనేది వివరించాలి. ఈ సమాచారాన్నంతా కోర్టు ముందుంచాలి. రాష్ట్రంలో బీసీల జనాభా సగం కంటే ఎక్కువ ఉన్నప్పటికీ వారు అత్యంత అసాధారణ స్థితిలో వెనుకబడి ఉన్నారని, వారికి మేలు చేయాలంటే 50 శాతం రిజర్వేషన్ పరిమితిని మించి వారికి రిజర్వేషన్లు కల్పించాలని కోరాలి. అందుకు అనుకూలమైన డాటాను సమర్పించాలి. మహారాష్ట్రలో మరాఠాలకు రిజర్వేషన్లను పెంచు తూ ఆ రాష్ట్రం చట్టం చేసినప్పుడు కూడా సుప్రీంకోర్టు ఇదే చెప్పింది. దీనికి సుప్రీంకోర్టు 'ట్రిపుల్ టెస్ట్' అని పేరు కూడా పెట్టింది. సుప్రీం కోర్టు సూచించిన విధంగా అధ్యయనం చేయకుండా, నివేదికలు సమర్పించకుండా రిజర్వేషన్లను గంపగుత్తగా

## కానూన్ వర్సెస్ జెన్యూ

మాద్వి హిడ్మా.. ఇమ్మడి రవి.. ఇద్దరూ ఒకటి కాదు. భిన్న స్వభావాలు, విభిన్న కార్యాలు. ఒకరిది అలుపెరగని రక్త చరిత్రైతే.. ఇంకొకరిది అంతులేని పైరసీలో కీలక పాత్ర. చట్టపరంగా కరడుగట్టిన నేరస్తులు. రాష్ట్రంలో ఈ వారం వీళ్లదే. మెయిన్‌స్ట్రీమ్, సోషల్ మీడియా ట్రెండింగ్‌లో వీళ్లిద్దరే. రాజ్యం దృష్టిలో ఇద్దరూ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్. కానీ, మానవీయ స్పందనలు మాత్రం వైరుధ్యాన్ని ఉద్ఘాటిస్తున్నాయి. ఆషాడభూతి కార్పొరేట్ శక్తుల మీద కత్తిగట్టిన ఆశాదూతలని తలుస్తున్నాయి. వ్యవస్థీకృతమైన సామాజిక దౌర్జన్యాలు, ఆర్థిక దోపిడీ మీద యుద్ధం ప్రకటించిన అవధూతలని కొలుస్తున్నాయి. పెద్దలను కొట్టి పేదలకు పంచిన జానపద సాహిత్యంలో వీర నేరస్తుడు రాబిన్ హుడ్‌కు సరిజోడని మద్దతిస్తున్నాయి. చట్ట నియమాలకు, జనాభిప్రాయాలకు మధ్య ఎందుకీ విలోమం? న్యాయ సూత్రాలకు, నైతిక సూక్ష్మానికి మధ్య ఏమిటీ వైరుధ్యం? సామూహిక మానవ అభిప్రాయాల మీమాంస అతి ఉత్కృష్టమైనది. చట్టబద్ధమైన నేరస్తులను హీరోలంటూ జనం నెత్తిన పెట్టుకున్నప్పుడు కొలవటానికి కొలమానాలు, విశ్లేషించటానికి ఉపమానాల నిసర్గకు అందుతుం దా? రంగులు పులిమిన స్వార్థం బహురూపాల్లో జన బాహుళ్యంలోకి చొరబడి రక్తమాంసాల స్పం దనను ఆర్థిక వనరులుగా మలిచి గ్లోబల్ మార్కెట్‌పరం చేసిన కార్పొరేట్ డిజాస్టరే చట్టబద్ధమైనప్పుడు సాధారణ జన గమనాన్ని ఎటు వైపుకని దిశానిర్దేశం చేయగలం? శక్తి వైకల్యతను సంతరించుకున్న పౌర సమాజపు సంవేదనలకు ఎలా తులాభారం వేయగలం? మానవీయ ఉద్వేగాలను సరితూచే మనో విజ్ఞాన సాధనాలు సృష్టిలో అసలు ఉన్నాయా? అంటే అప్పుడప్పుడు పొడచూపే కొన్ని సామాజిక సదృశ్యాలు మాత్రమే వీటి ని విశదీకరించగలవు. ఒక్క



రోజులో వచ్చిన అభిప్రాయం అసలే కాదు. రాజద్రోహిగా ప్రకటించి ఆంధ్ర పోలీసులు కాల్చిచంపిన మావోయిస్టు అగ్రనేత మాద్వి హిడ్మాను ఆదివాసీ, బడుగు బలహీనులు దేవుడు అని కొలుస్తున్నారు. వెండితెర దొంగ అని తెలంగాణ పోలీసులు అరెస్టు చేసిన ఇమ్మడి రవి అలియాస్ ఐబొమ్మ రవిని సాధారణ, మధ్యతరగతి జనులు హీరో అని పిలుస్తున్నారు. 2017 డిసెంబర్ మాసంలో అనుకుంటా హిడ్మాను ఇంటర్వ్యూ చేసే అవకాశం వచ్చినట్టే వచ్చి చేజారింది. చిక్కని చలికాలం. కొంతమంది జర్నలిస్టు మిత్రులం భద్రాచలంలోని వైఎస్సార్‌సీపీ నాయకురాలు దామెర్ల రేవతి ఇంట్లో రాత్రి భోజనం చేసి, తెల్లవారుజామున ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కొంటా ఫారెస్టు బ్లాక్ వరకు వెళ్లాం. వెల్పోచా అనే గ్రామం తర్వాత గమ్యస్థానం. అక్కడి నుంచి ఎక్కడికి పోవాలో అప్పటికి మాకు తెలియదు. అడవి మీద పొగమంచు పరుచుకున్నది. ఆ మబ్బుల్లో కలిసి అడవిలో సాగాలనేది మా ప్రయత్నం. అజ్ఞాత గిరిజన మిలీషియా మిలిటెంట్ కలిశాడు. 18 కిలోమీటర్ల కాలినడక అని చెప్పాడు. రెండు కిలోమీటర్లకు పైగా దూరం నడిచాక.. ఒక దారి చూపించాడు. ఎంత దూరం నడవాలో చెప్పాడు. కొండ గుర్తులు వివరించాడు. అక్కడికి చేరుకుంటే మాకు ఇంకో మిలిటెంట్ కలుస్తాడని చెప్పి అతను వెళ్లిపోయాడు. చిన్న చిన్న గ్రామాలను దాటుకుంటూ ఇంకో 5-6 కిలోమీటర్లు నడిచామో లేదో.. సీఆర్పీఎఫ్ పోలీసు బలగాలు ఎదురుపడ్డాయి. జర్నలిస్టులం అని చెప్పాం. మా గ్రూప్‌లో ఇద్దరు జాతీయ మీడియా ప్రతినిధులు కూడా ఉన్నారు. వాళ్లే పోలీసులతో మాట్లాడారు. ఐడీ కార్డులు చూపించాం. ఆదివాసీ జీవన స్థితిగతుల అధ్యయనం కోసం వెళ్తున్నట్టు చెప్పాం. తెలంగాణ జర్నలిస్టులంటేనే మావోయిస్టు సింపథైజర్లనే అనుమానం ఉన్నది. మమ్మల్ని అడుగు కూడా ముందుకు వెయ్యనీయలేదు. 'మమ్మల్ని తీసుకువెళ్లండి' అని ఆర్డర్ వేశారు. జర్నలిస్టుమని చెప్పి తెలివి తక్కువ పని చేశామని అప్పుడు అర్థమైంది. నిరాశ, నిస్పృహ వెంటాడగా వెనుదిరిగాం. కానీ, అడవిలో సాగిన ఆ 7-8 కిలోమీటర్ల ప్రయాణం హిడ్మా గురించి, అక్కడి ఆదివాసీ ఉద్యమాలు, జనతన సర్కారు గురించి తెలుసుకోవటానికి సహాయపడ్డది. ఇక్కడి ప్రతి ఆదివాసీది దేగ కన్నే. ప్రతి గ్రామానిది మావోయిస్టులను తుద కంట కాపాడుకోవాలనే తపనే. హిడ్మా అంటే అక్కడి యువతలో

అక్షర విజేత

సోమవారం- 24 - నవంబర్- 2025

## బూదవాడ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి..







**(అక్షర విజేత)** :,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : నేషనల్ హైవే%-%565 పై బూదవాడ గ్రామం సమీపంలో జరిగిన హిట్ అండ్ రన్ రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. మర్రిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనలో తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని 108 అంబులెన్స్ ద్వారా ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు.ప్రమాద స్థలంలో మృతుడి వద్ద ఏవిధమైన వ్యక్తిగత వస్తువులు లేదా గుర్తింపు వివరాలు లభించకపోవడంతో పోలీసులు ఆయనను గుర్తించడానికి ప్రజలకు సహాయం కోరుతున్నారు. మృతుడి వయస్సు సుమారు 30%-%50 సంవత్సరాల మధ్య ఉండి, ఎత్తు 5 అడుగులు 8 అంగుళాలు, శరీర నిర్మాణం మధ్యస్థగా ఉండే వ్యక్తి. ప్రమాద సమయంలో ఆయన నేవీ బ్లూ రంగులో రిబాక్ కంపెనీ షార్ట్ ధరించి ఉన్నట్లు సమాచారం. అలాగే కుడి చేతి పైభాగంలో నల్ల టాటూ గుర్తు మరియు ఎడమ చేతి ముందుభాగంలో స్వీయగాయాల మచ్చలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై ఐపీసీ సెక్షన్ 304(%ఆ%) (నిర్లక్ష్యంగా వ్యవహరించి మరణానికి కారణం కావడం) కింద కేసు నమోదు చేసి మర్రిపాడు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి సాక్షులుగా ఉన్నవారు, డాష్‌క్యామ్ ఫుటేజ్ కలిగినవారు లేదా వాహనం వివరాలు తెలిసినవారు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

**సమాచారం ఇవ్వవలసిన ఫోన్ నంబర్లు:**

100, 112, 9440627746 ఎ ఉదయగిరి పోలీస్ స్టేషన్

మృతుడి వివరాలు తెలిసిన వారు లేదా కుటుంబ సభ్యులు కనిపించకుండా పోయిన వారిని వెతుకుతున్న వారు వెంటనే పోలీసులను సంప్రదించాలని అధికారులు కోరారు.

## చిలకలూరిపేట శ్రీ చైతన్య స్కూల్ నందు నాసా కార్యక్రమం



చిలకలూరిపేట **(అక్షర విజేత)** : స్థానిక నర్సాపేట రోడ్డు లోని శ్రీ చైతన్య స్కూల్ నందు నాసా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎంఈఓ బి నారాయణ సింగ్ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ బి మహేష్ విచ్చేసినారు ముందుగా స్థానిక ఎంఈఓ బి నారాయణ సింగ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని అలాంటి బాలలే బాగా చదువుకోవాలని నాసా యొక్క విశిష్టతను పూర్తిగా వివరించారు నేటి సమాజం మొత్తం నాసా కి అనుగుణంగా నడుస్తుందని వివరించారు అందులో శ్రీ చైతన్య నాసా విద్యార్థులు ప్రముఖ పాత్ర వహిస్తున్నారని వివరించారు తదుపరి పాఠశాల ప్రిన్సిపాల్ బి మహేష్ మాట్లాడుతూ నాసా యొక్క విశిష్టత వివరించి విద్యార్థులందరినీ ప్రోత్సహించారు అనంతరం విద్యార్థుల కు నాసా కిట్స్ ఎంఈఓ యు చేతుల మీదుగా అందజేశారు .ఈ కార్యక్రమానికి ఏజీఎం .ఎన్. అంజయ్య ఆర్ ఐ .అప్పాజీ ప్రిన్సిపాల్ బి మహేష్ పల్నాడు జోన్ కోఆర్డినేటర్ కే. శ్రీనివాసరావు ఏవో .కోటి డి న్ షేక్ షబ్బీర్ సి ఇన్చార్జి పి కార్తీక్ నాసా ఇన్చార్జి పి శ్రీనివాసరావు మరియు సహ ఉపాధ్యాయ ఉపాధ్యాయే తర సిబ్బంది అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నేడు పేట విద్యుత్ సెక్షన్ గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా వుండదు

### 24న నరసాపురం వేంపాడు 25 న కొత్తూరు గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉండదు



పాయకరావుపేట **(అక్షర విజేత)** : ఆంధ్రప్రదేశ్ తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) అనకాపల్లి డివిజన్ పరిధిలో ఎస్ఎస్ఆర్డి పనుల ర్వహణలో భాగంగా లైన్ క్లియరెన్స్ కోసం పాయకరావుపేట సెక్షన్ పరిధిలో గల నర్సాపురం,కొత్తూరు, నక్కపల్లి మండలం గొడిచెర్ల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని వేంపాడు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తారని ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.రాజశేఖర్, పాయకరావుపేట సహాయ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వైవి.లక్ష్మీనారాయణ తెలిపారు.దీనికి సంబంధించి 24 తేదీన (సోమవారం) పాయకరావుపేట సెక్షన్ లోని శ్రీరాంపురం 33 కెవిఎ సబ్ స్టేషన్ పరిధిలో గల పాల్తేరు 11కెవిఎ పీడర్ లోని నర్సాపురం,నక్కపల్లి సెక్షన్ లో గల గొడిచెర్ల విద్యుత్ సబ్ స్టేషన్ లోని వేంపాడు గ్రామాలలో విద్యుత్ లైన్ల మరమత్తు పనుల దృష్ట్యా ఉదయం 9 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తారని తెలియజేశారు.అలాగే 25న (మంగళవారం) మండలంలోని శ్రీరాంపురం సబ్ స్టేషన్ పరిధిలో గల పాల్తేరు 11కెవిఎ పీడర్ లోని కొత్తూరు గ్రామంలో ఎల్ టి స్తంభం మార్పిడి కారణంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తారని ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.రాజశేఖర్, పాయకరావుపేట సహాయ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వైవి.లక్ష్మీనారాయణ తెలిపారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాలో భాగంగా మండలంలోని శ్రీరాంపురం, నక్కపల్లి మండలం గొడిచర్ల సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న వేంపాడు గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.రాజశేఖర్, పాయింకరావుపేట సహాయ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వైవి.లక్ష్మీనారాయణ తెలిపారు.

# వ్యవసాయ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి ,

### మద్దూరు గ్రామం నందు వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ ఏర్పాటు ,

### ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డమాను వీర శేఖర్.





**(అక్షర విజేత) :**బద్వేల్/నెల్లూరు బ్యూరో : అట్లూరు మండలం అట్లూరు క్రాస్ రోడ్డు లోని మద్దూరు కాలనీలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బద్వేలు ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు అధ్యక్షతన మద్దూరు గ్రామం నందు వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ ఏర్పాటు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కడప జిల్లా అధ్యక్షులు వడ్డమాను వీరశేఖర్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు అయిన దళితుల సమస్యల పైన ప్రభుత్వం వివక్షత చూపుతుందని ఆయన ఆరోపించారు. మద్దూరు గ్రామస్తులకు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రజలందరికీ జాబ్ కార్డు లో ఉన్నప్పటికీ ఇక్కడ ఉపాధి హామీ పనుల్లో చేపట్టకపోవడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముంపు వాసులైన వీరికి ప్రభుత్వం పునరావాసం పేరుతో గతంలో తాత్కాలిక నివాస గృహాలు ఏర్పాటు చేసిందని ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరి నీళ్లు కారుతూ ఉరుస్తుందని ప్రభుత్వ వెంటనే విచారించి నివాస గృహాలు రిపేరు చేయించేందుకు గృహ నిర్మాణ శాఖ వారు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఒక్కొక్క ఇంటిలో రెండు మూడు ఉమ్మడి కుటుంబాలు నివాసం ఉంటూ జీవనం గడుపుతున్నారని వీరికి వెంటనే ఇంటి స్థలాలు ప్రభుత్వం కేటాయించి నివాస గృహాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆయన డిమాండ్ చేశారు. వీరికి ప్రభుత్వం ఇచ్చిన బంజరు భూములు కలివికొడి ఆవాసం క్రింద అటవీశాఖ స్వాధీనం చేసుకుందని దీని ద్వారా ఉపాధి కరువై దళిత ప్రజలు తల్లడిల్లుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏరియా సహాయ కార్యదర్శి పి.వి.రమణ మాట్లాడుతూ గ్రామానికి సమీపంలో ఉన్న అట్లూరు రెవెన్యూ గ్రామపొలం నందు మిలిటరీ వారి పేరుతో ఉన్న భూములు ఎప్పుడో రద్దు అయినందున ఈ భూములను వెంటనే వీరికి కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సమావేశం అనంతరం మద్దూరు కాలనీ లోని అట్లూరు గోపయ్య ఆధ్వర్యంలో 22 కుటుంబాలు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంలో చేరాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అరవ శేషారెడ్డి. కాసల నిత్యపూజయ్య. శివ ప్రసాద్ రెడ్డి . నారాయణ. తదితరులు పాల్గొన్నారు,

# జనసేన క్రియాశీల సభ్యులకు ఇన్సూరెన్స్ చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర జనసేన నేత కొణిదల నాగబాబు

### నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి సారధ్యంలో చెక్కుల పంపిణీ





పాయకరావుపేట **(అక్షర విజేత) :** నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి సారధ్యంలో రాష్ట్ర జనసేన నాయకులు,ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు ఆ పార్టీ క్రియాశీల సభ్యులకు ఇన్సూరెన్స్ చెక్కులను పంపిణీ చేశారు.తాడేపల్లి అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్లో ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో నియోజకవర్గంలోని నక్కపల్లి మండలంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కలిగిన సీతంపాలెం గ్రామానికి చెందిన అల్లు సింహాద్రి, రాజయ్యపేట గ్రామంలోని మూసన అప్పలరాజు, న్యాంపూడి గ్రామంలోని సిహెచ్ ఆనంద రావు లకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి సమక్షంలో ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు పార్టీ క్రియాశీల ఇన్సూరెన్స్ చెక్కులను అందజేశారు.

# సకల గోడలూ పడగొడదాం..



నేను రాయడానికి ఒక్క కారణమే కావాలి. నేను స్త్రీని అని. ఆ వాస్తవమే నాకు మరింత బలమైన న్యాయం ఇస్తుంది. ఇది సమాన సమాజమైతే నేను శుద్ధ సాహిత్యం లేదా ఆనంద సాహిత్యం రాసేదాన్ని. కానీ మనం జీవిస్తున్న సమాజం కులం, ఆర్థిక, లింగ అసమానతలతో నిండి ఉంది కదా. నేను చాలా చిన్న గ్రామంలో పుట్టాను. భారతదేశంలోని ప్రతి గ్రామంలా నా గ్రామం కూడా ఊరు (ప్రధాన గ్రామం), చేరి (దళిత సెటిల్మెంట్)గా విభజించబడి ఉండేది. ఐదు వందల మధ్య తరగతి కుటుంబాల మధ్య నేను పది దళిత కుటుంబాలలో ఒకదానిలో పుట్టాను. నాకు గొప్ప వంశం లేదు, చరిత్ర లేదు. నా తాత పరాయి డ్రమ్మర్. నా తండ్రి కూడా పరాయి డ్రమ్మర్, తర్వాత ఫ్యాక్టరీలో పని చేశాడు.

### ముమ్మార్లూ కుల వివక్షపాలయ్యా

బాల్యంలో మూడు సార్లు కులాన్ని ఎదుర్కొన్నాను. మొదటిసారి రెండో లేదా మూడో తరగతిలో. నాతో చదువుకునే అమ్మాయి పేరు తెన్మొజి. ఒక రోజు ఆమె నాకు తేనె మిఠాయి ఇచ్చింది. మరుసటి రోజు ఆమె దయను తిరిగి ఇవ్వాలని అమ్మ దగ్గర మూడు పైసలు అడిగి తేనె మిఠాయి కొని ఇచ్చాను. ఆమె తీసుకోలేదు, దాన్ని నేలకు కొట్టింది. ఆ వయసులో నాకు అర్థం కాలేదు. పెద్దయ్యాకే విషయాలు అర్థమయ్యాయి. ఆమె తల్లిదండ్రులు దళిత పిల్లలతో కూర్చోకూడదు, మాట్లాడకూడదు, వారి నుండి ఏమీ తీసుకోకూడదని చెప్పేవారు. నాతో ఎవరూ మాట్లాడేవారు కాదు, ఆడుకునేవారు కాదు, నా నుండి ఏమీ అంగీకరించేవారు కాదు. నేను ఒంటరిగా ఉండేదాన్ని.

### నేను పరాచిని..

రెండోసారి ఆలయ ఉత్సవాల సమయంలో.. నా తండ్రి పరాయి వాయించి ఇంటికి వచ్చాక అందరూ నన్ను ఎగతాళి చేసేవారు. 'నీ తండ్రి పరాయి వాయిస్తాడు. నువ్వు కూడా పరాచి కదా' ఏడవాలనిపించేది, సిగ్గుపడేదాన్ని. చేతులతో ముఖం కప్పుకొని తండ్రిని చూడకుండా నడిచేదాన్ని. పాఠశాలలో దళిత పిల్లలకు నోటుబుక్కులు పంచినప్పుడు మేము లేచి నిలబడాలి. ఇతర విద్యార్థులు నవ్వి ఎగతాళి చేసేవారు. ఇది నా హృదయంలో ఎప్పటికీ మాయని గాయం. సంవత్సరాల తర్వాత నేను 'పరాచి' అనే కవిత రాశాను. నన్ను అవమానించడానికి ఉపయోగించిన పదాన్నే తిరిగి విసిరాను. ఈ రోజు గర్వంగా ప్రకటిస్తాను నేను పరాచిని. మూడవసారి ఏడవ తరగతిలో నాకు నోటుబుక్కు లేదు, పాఠ్యపుస్తకం లేదు. కానీ టీచర్ చెప్పేది జాగ్రత్తగా విని చదివేదాన్ని. నేను తరగతిలో ఫస్ట్ వచ్చేదాన్ని. అయినా దళితురాలని వెనక బెంచ్‌లో కూర్చోబెట్టేవారు. ఇతరులకు బాల్యం గురించి చాలా సంతోషకరమైన విషయాలు చెప్పుకోవడానికి ఉంటాయి. కానీ నాకు ఏమీ లేవు. పద్దెనిమిదేళ్లు ఒంటరిగా ఎవరూ మాట్లాడకుండా, ఆడుకోకుండా, తినకుండా, చీకటి సంవత్సరాల్లా గడిచాయి.

### నేను కోల్పోయింది తిరిగి ఇస్తారా?

ఇప్పుడు ఈ ప్రశ్నను సమాజం ముందు ఉంచుతాను. నేను కోల్పోయిన పద్దెనిమిదేళ్ల జీవితాన్ని నాకు ఎవరు తిరిగి ఇస్తారు? నన్ను వదిలేయండి. ఈ రోజు కూడా భారతదేశం అంతటా దళితులు తమకు తిరిగి రాని జీవితాలు జీవిస్తున్నారు. ఇందుకు సమాజం ఏమి చెప్పగలదు. నా న్యాయం ఎక్కడ? అంబేడ్కర్ చెప్పినట్లు 'విద్య గొప్ప ఆయుధం' కాబట్టి నేను విద్యను, రచనను ఆయుధాలుగా పట్టుకున్నాను. 1990లలో రాయడం మొదలు పెట్టాను. తమిళ మహిళా రచనకు ముఖ్యమైన కాలం. ఆ కాలం వరకు మహిళా రచన ఎక్కువగా మహిళా ఉనికి, పోరాటాలు, గృహ సమస్యల చుట్టూ ఉండేది. కానీ ఆ కాలంలో మహిళా విముక్తి, శరీర రాజకీయాలు, శరీర భాష గురించి ఉగ్రంగా మాట్లాడడం మొదలైంది. నేను దళిత ఆలోచన, స్త్రీ వాదం, దళిత స్త్రీవాదంతో సంపర్కం పెంచుకున్నాను.

### మహిళా విముక్తి ఇక్కడ మొదలవ్వాలని..

మహిళా విముక్తి స్త్రీ శరీర విముక్తి నుండి మొదలవ్వాలి. స్త్రీ శరీరం అంటే లింగ వివక్ష, కుల ఆధారిత లైంగిక హింస, కార్మిక దోపిడీ, ఆర్థిక దోపిడీ, పురుష అధికారం పని చేసే స్థలం. ఆ శరీరం విముక్తి పొందడం, దానిపై రుద్దబడిన అధికారాన్ని ప్రశ్నించడం, ఎదిరించడం అంటే శరీర రాజకీయాలు, శరీర భాష. దీని గురించి మాట్లాడినందుకు మాకు అనేక అడ్డంకులు ఎదురయ్యాయి. వార్తాపత్రికల్లో కఠినంగా రాశారు. సమాజాన్ని నాశనం చేయడానికి వచ్చినవారమని ముద్రవేశారు. లైవ్ టెలివిజన్‌లో మహిళా కవయిత్రులను చెన్నై మౌంట్ రోడ్డులో పెట్రోల్ పోసి కాల్చేయాలని బెదిరించారు.

### అవార్డు తిరస్కరిస్తే విచారణ..

తమిళనాడులో ప్రజా కవి ఇంకులాబ్ సాహిత్య అకాడమీ అవార్డును తిరస్కరించారు. నేను ప్రభుత్వేతర అవార్డును న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్, అదానీ గ్రూప్ ఇచ్చే అవార్డును తిరస్కరించినా కేంద్ర ప్రభుత్వం నన్ను విచారించాలని నిర్ణయించింది. ఇది అసంబద్ధం. నా రచనలు సత్యం. స్పష్టమైన నమ్మకాల నుండి వచ్చాయి. గౌరవం ఉన్నాయి. బలమైనవి. అవి జాలి లేదా కనికరం కోరవు. పాఠకుడిని ప్రకాశవంతం చేస్తాయి. సమానత్వాన్ని డిమాండ్ చేస్తాయి. సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళతాయి, మరింతగా తర్కబద్ధత, స్వాభిమానాన్ని నిలబెడతాయి.

### గోడలు పడగొట్టాలి..

మన ముందు అనేక అడ్డంకులు, గోడలు ఉన్నాయి కులం, మతం, వర్గం, పితృస్వామ్యం, స్త్రీ బానిసత్వం, లింగ అసమానత, మహిళలు, పిల్లలపై హింస. న్యాయమైన సమాజానికి అడ్డంకిగా ఉన్న రచనలు ఈ గోడలను పడగొట్టాలి. సాహిత్యం ద్వారా అది సాధ్యం. నవలల ద్వారా, చిన్న కథల ద్వారా, కవితల ద్వారా, రాజకీయ వ్యాసాల ద్వారా, ఆత్మకథల ద్వారా, చిత్రాల ద్వారా. సృజన ద్వారా, చర్య ద్వారా కనిపించే గోడను పడగొట్టవచ్చు.

### అన్యాయానికి వ్యతిరేకంగా రచన

ఈ యువ సాహిత్య ఉత్సవాలు ఎంతో ఉపయోగపడతాయి. మీరు రేపటి నక్షత్రాలు. రాయండి. చదవండి. రాజకీయంతో రాయండి. రాజకీయం లేని రచన సమాజానికి, మనకు ఉపయోగం లేదు. కాబట్టి అన్యాయం గోడకు వ్యతిరేకంగా మన రచనను ఎత్తుదాం. విద్య ఒక శక్తివంతమైన ఆయుధం. కానీ రచన రెండు అంచులు పదునైన ఆయుధం. ఆ ఆయుధంతో ఈ గోడలను పడగొట్టుదాం. సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛను నిర్మిద్దాం. అన్యాయానికి వ్యతిరేకంగా మన రచనను ఉంచుదాం. తిరుగుబాటు చేద్దాం. గోడలను పడగొట్టుదాం.

# ఆధునిక తెలుగు సాహిత్యంలో తొలి దళిత కథానాయకుల ఆవిర్భావం

కథానాయకుడే కావ్యానికి మూలాధారం. అటువంటి ఉత్తమ కథానాయకుడి లక్షణాలు ఎలా ఉండాలో వందల ఏళ్ల క్రితమే అలంకారికులు నిర్వచించారు. చక్కని రూపాన్ని కలిగి, విద్యావంతుడై, పరిపాలనా దక్షత కలిగి, ధర్మాచరణ పట్ల ఆసక్తి కలిగి ఉండాలని చెప్పారు. ఈ లక్షణాలకు అనుగుణంగానే ప్రాచీన కావ్య కథలన్నీ రూపుదిద్దుకున్నాయి. అయితే, ఆధునిక సాహిత్య దశ ప్రారంభమైన తర్వాత కావ్య కథానాయకుల రూపురేఖలు మారిపోయాయి. ఆకాశం నుంచి ఊడి పడాల్సిన కథానాయకుడు మట్టి నుంచి పుట్టాడు. అతి సామాన్యులు, నిరుపేదలు, అభాగ్యులు కూడా కథానాయకులయ్యారు. ఆధునిక సాహిత్యంలో సంస్కర్తల రంగ ప్రవేశంతో ఈ మార్పు సంభవమైంది. దళిత కవుల రాకతో ఈ మార్పు మరింత విస్తరించింది. అంటరానివారు కూడా కథానాయకులయ్యారు. ఇది ఆ నాటికి విప్లవాత్మకమైన మార్పు. ఈ కథానాయకులు ప్రశ్నగా నిలిచి, అంతులేని మార్పును ఆకాంక్షించి, సమాజానికి సందేశాన్ని అందించి, గాంధేయమార్గమే ఉత్తమమన్నారు. అటువంటి ఇద్దరు కావ్య కథానాయకుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఇప్పటికీ ఉంది.'నవ సంధ్య' కావ్యం సుమారు తొంభై ఏళ్ల క్రితం నాటిది. ఊరికి దూరంగా నివసించే ఓ అభాగ్యుడు ఈ కావ్యానికి కథానాయకుడు కావడం ఆశ్చర్యపరిచే విషయం. చిరకాలం నుంచి సంఘంలో పతితులుగా బానిసలుగా చూడబడే అనాథల కోసం ఈ కావ్యం రాయబడిందని నాంది వాక్యంలో కవి బీర్నీడి మోషే (1892 - 58) ప్రస్తావించారు. అంటరానివాడిని కథానాయకుడుగా చేసి.. 'గుంటూరు నగరి / కోరగానున్న యొక్క పల్లెటూరిలోన / వానమొనరించు మాదిగ వాడొకండు..' అంటూ కావ్యం ప్రారంభమవుతుంది. కులాన్ని ప్రస్తావిస్తూ ఓ మాదిగను కథానాయకుడిగా చేసిన తొలి కావ్యం ఇదే కావచ్చు. కావ్యంలోని కథ విషయానికొస్తే పీడిత జాతికి చెందిన కథానాయకుడు తన స్వప్నంలో స్వర్గలోకం దాకా ప్రయాణిస్తాడు. తనకు విముక్తి ప్రసాదించమని సృష్టికర్తను వేడుకుంటాడు. కానీ, అతనికి అక్కడ నిరాశే మిగులుతుంది. తిరిగి వచ్చిన అతన్ని భారతమాత ఆప్యాయంగా ఆదరించి అక్కున చేర్చుకుంటుంది. అంతలో అతని కల చెదిరిపోతుంది. తను కన్నకల నిజమే అనుకొని ఆవేశంతో ఆ అభాగ్యుడు దగ్గరలోని గుడిలోకి ప్రవేశిస్తాడు. అతన్ని పీఠాధిపతులు అడ్డుకొంటారు. గాంధీజీ ఆగమనంతో పరిస్థితులన్నీ చక్కబడి ఆ అభాగ్యుడికి దేవాలయ ప్రవేశం లభిస్తుంది. కథ సారాంశం ఇంతే. పంచములని పిలవబడే వారికి ఒక మహోన్నతమైన చరిత్ర ఉన్నదని, అది గుర్తించి కుల విషయక తారతమ్యాలు వలదని హితవు పలుకుతాడు. సుమారు 85 సంవత్సరాల క్రితం భావకవితావేశంతో ఉన్న రోజుల్లో ఓ మట్టి మనిషిని, అమాయకుడైన అంటరానివాడిని కథానాయకుడుగా చేయడం కవి ప్రతిభకు నిదర్శనం. మరో కథానాయకుడు పెద్ద మాదిగ తొంభై ఏళ్ల క్రితం నాటి దళితుల స్థితిగతులను కళ్లకు కట్టినట్లు చూపించే కావ్యం 'కన్నీటి కబురు'. ఈ కావ్యంలో ఇద్దరు కథానాయకులు కనిపిస్తారు. ఒకరు పెద్ద మాదిగ దిబ్బడు, మరొకరు అతని కుమారుడు రాయడు. అత్యంత పేదరికంలో మగ్గిపోతూ వివక్షను ఎదుర్కొనే సమూహాల స్థితిగతులు ఈ కావ్యంలో కళ్లకు కట్టినట్లు కనిపిస్తాయి. ఈ కావ్యాన్ని చదివిన వారికి రచయిత గద్దల జోసఫ్ (1908 - 71 ) తాను కళ్లతో చూసిన, విన్న వాస్తవాలనే కావ్య కథాంశంగా తీసుకున్నట్లు అర్థమవుతుంది. ఊరికి దూరంగా ఉండే ఓ మాదిగ పల్లె వర్ణనతో కన్నీటి కబురు కావ్యం ప్రారంభమవుతుంది. ప్రాచీన కావ్యాలలో అందమైన నగర వర్ణనను గమనిస్తాం. దీనికి భిన్నంగా మాదిగ పల్లె వర్ణన ఈ కావ్యంలోనే చూస్తాం. భావితరాలు మారాలంటే..

ఇలా ఓ మాదిగ పల్లెను వర్ణించిన తీరు మరే ఇతర కావ్యాలలోనూ కనిపించదు. 'ఆ పల్లె ప్రజల కంచాలలో ఈగలు ఝుమ్మని గానం చేస్తూ రోతపుట్టిస్తుంటాయి. ఆ పల్లె వాసులకు దుఃఖం తప్ప సంతోషం ఎక్కడిది ?' అంటూ కవి వర్ణన పేదల జీవితాలను కళ్లముందు ఉంచుతుంది. కావ్యంలో మొదటి కథానాయకుడు దిబ్బడు ఆ పల్లెలో పెద్ద మాదిగ. చెప్పులు కుడుతూ జీవనాన్ని సాగిస్తుంటాడు. తనలా తన కుమారుడు రాయడు జీవించకూడదని, చదువుకోవాలని వారి ముందు తరాలు మారాలని కోరుకుంటాడు. కానీ, రాయడికి చదువు చెప్పడానికి నిరాకరిస్తారు. ఇది విషాదాంత కావ్యం. ప్రధాన పాత్రల ద్వారా కవి ఎన్నో ప్రశ్నలు లేవనెత్తుతారు. చదువు విలువ చెప్పి అంటరాని వారు అక్షరాస్యత సాధించిన నాడే భావితరాలు మారతాయని బోధిస్తారు. ఈ కావ్యంలో కథానాయకుడు అత్యంత నిరుపేద, అంటరానివాడు, అణగారిన వర్గాల ప్రతినిధిగా అభ్యుదయ భావాలు కలిగి ఉండటం గొప్ప విషయం.

# పుంజుకున్న రియల్ భూమ్.. ఇయర్ రిపోర్ట్ చూస్తే షాక్ అవ్వాల్సిందే.




హైదరాబాద్ మహానగరం స్థిరాస్తి రంగం మందగమనం నుంచి కోలుకుంటుంది. రెండేళ్లుగా స్తబ్దతగా ఉన్న రియల్ ఎస్టేట్‌పై ఆశలు చిగురిస్తున్నాయి. వెట్ అండ్ సీ ధోరణి నుంచి కొనుగోలు దారులు ఇప్పుడిప్పుడు బయటపడుతు న్నారు. భాగ్యనగరంలో ప్రీమియట్ హైసింగ్ కు క్రేజీ పెరిగింది. కోటిన్నర రూపాయలు ఆ పైన ఉన్న ఇళ్ల అమ్మకాలు పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి.పుంజుకున్న రియల్ భూమ్.. ఇయర్ రిపోర్ట్ చూస్తే షాక్ అవ్వాల్సిందే..!హైదరాబాద్ మహానగరం స్థిరాస్తి రంగం మందగమనం నుంచి కోలుకుంటుంది. రెండేళ్లుగా స్తబ్దతగా ఉన్న రియల్ ఎస్టేట్‌పై ఆశలు చిగురిస్తున్నాయి. వెట్ అండ్ సీ ధోరణి నుంచి కొనుగోలు దారులు ఇప్పుడిప్పుడు బయటపడుతున్నారు. భాగ్యనగరంలో ప్రీమియట్ హైసింగ్ కు క్రేజీ పెరిగింది.

కోటిన్నర రూపాయలు ఆ పైన ఉన్న ఇళ్ల అమ్మకాలు పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 75 లక్షల లోపు ఉన్న ఇళ్లకు అంతగా డిమాండ్ లేదని సర్వే రిపోర్టులు సూచిస్తున్నాయి. రిపోర్ట్ ప్రకారం 2025 సెప్టెంబర్ నాటికి హైదరాబాద్‌లో సుమారు 98,000 యూనిట్లు అమ్మకం కాకుండా ఉన్నాయి. 2025లో సుమారు 8,630 యూనిట్లు కొత్తగా మార్కెట్లోకి అందుబాటులోకి వచ్చాయి. 2024లో 13,890 యూనిట్లు అందుబాటులోకి వచ్చాయి. ఈ యేడాది అందుబాటులోకి వచ్చిన యూనిట్లను 2024తో సరిపోల్చితే 38 శాతం తగ్గుదల ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. 2025 లో సుమారు 11,035 యూనిట్లు అమ్ముడు పోయాయి. 2024లో ఉన్న 12,735 యూనిట్లతో పోల్చితే 11 శాతం తగ్గుదల కనిపిస్తోంది.

హైదరాబాద్‌లో ప్రీమియమ్ హౌసింగ్ అంటే కోటిన్నర రూపాయల కంటే అధిక ధర వెచ్చించే ఇళ్లు 2025లో 8,205 యూనిట్లు అమ్ముడయ్యాయి. ఇది గత యేడాదితో పోల్చితే భారీగా పెరిగినట్లు నిపుణులు చెబుతున్నారు.నైట్ ఫ్రాంక్ సర్వే రిపోర్ట్ ప్రకారం 2025లో కోటి రూపాయలు ఆపైన ఇళ్లకు సంబంధించి 37 శాతం రిజిస్ట్రేషన్లు పెరిగాయి. అదేవిధంగా ఈ యేడాది కాలంలో 10 వేల 661 యూనిట్లు అందుబాటులోకి రాగా.. 2024తో పోల్చితే 4 శాతం తగ్గుదల ఉన్నట్లు నైట్ ఫ్రాంక్ సర్వే రిపోర్ట్ చెబుతోంది. ధరల పెరుగుదల 9 శాతంగా ఉంది. నగర శివారులో సగటున చదరపు అడుగుకు 6 వేల164 రూపాయలు ఉన్నట్లు పేర్కొంది. హైదరాబాద్ మహానగర శివారు ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్ల నిర్మాణాల సంఖ్య భారీగా పెరుగుతోంది. దీంతో సప్లై-డిమాండ్ అసమతుల్యత ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అఫోర్డబుల్ హౌసింగ్‌లో డిమాండ్ పడిపోయిందని చెబుతున్నారు. సప్లై ఎక్కువగా ఉండటం వల్ల మార్కెట్‌లో ఒత్తిడి పెరిగిందని అంటున్నారు. ఆఫీస్ స్పేస్ లావాదేవీలు పెరిగినట్లు నైట్ ఫ్రాంక్ సర్వే రిపోర్ట్ లు చెబుతున్నాయి. 2025 తొలి త్రైమాసికంలో 4 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ లావాదేవీలు జరిగాయి, ఇది గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 31% పెరుగుదల ఉంది. ఇక ఆఫీస్ అద్దె ధరలు సగటున 9 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. ప్రీమియమ్ హోమ్స్‌కు భారీగా డిమాండ్ పెరిగింది. కోటి రూపాయలపైన విలువ చేసే ప్రీమియమ్ హోమ్స్ అమ్మకాల్లో 28 శాతం వాటా ఉన్నట్లు చెబుతున్నారు. మొత్తంగా ప్రీమియమ్ హౌసింగ్ పై హైదరాబాదీలు మక్కువ పెంచుకుంటున్నారని చెప్పు కోవచ్చు. పుంజుకున్న రియల్ భూమ్.. ఇయర్ రిపోర్ట్ చూస్తే షాక్ అవ్వాల్సిందే..!హైదరాబాద్ మహానగరం స్థిరాస్తి రంగం మందగమనం నుంచి కోలుకుంటుంది. రెండేళ్లుగా స్తబ్దతగా ఉన్న రియల్ ఎస్టేట్‌పై ఆశలు చిగురిస్తున్నాయి. వెట్ అండ్ సీ ధోరణి నుంచి కొనుగోలు దారులు ఇప్పుడిప్పుడు బయటపడు తున్నారు. భాగ్యనగరంలో ప్రీమియట్ హైసింగ్ కు క్రేజీ పెరిగింది. కోటిన్నర రూపాయలు ఆ పైన ఉన్న ఇళ్ల అమ్మకాలు పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి .హైదరాబాద్ మహానగరం స్థిరాస్తి రంగం మందగమనం నుంచి కోలుకుంటుంది. రెండేళ్లుగా స్తబ్దతగా ఉన్న రియల్ ఎస్టేట్‌పై ఆశలు చిగురిస్తున్నాయి. వెట్ అండ్ సీ ధోరణి నుంచి కొనుగోలు దారులు ఇప్పుడిప్పుడు బయటపడుత ున్నారు. భాగ్యనగరంలో ప్రీమియట్ హైసింగ్ కు క్రేజీ పెరిగింది. కోటిన్నర రూపాయలు ఆ పైన ఉన్న ఇళ్ల అమ్మకాలు పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 75 లక్షల లోపు ఉన్న ఇళ్లకు అంతగా డిమాండ్ లేదని సర్వే రిపోర్టులు సూచిస్తున్నాయి. నైట్ ఫ్రాంక్ సర్వే రిపోర్ట్ ప్రకారం 2025లో కోటి రూపాయలు ఆపైన ఇళ్లకు సంబంధించి 37 శాతం రిజిస్ట్రేషన్లు పెరిగాయి. అదేవిధంగా ఈ యేడాది కాలంలో 10 వేల 661 యూనిట్లు అందుబాటులోకి రాగా.. 2024తో పోల్చితే 4 శాతం తగ్గుదల ఉన్నట్లు నైట్ ఫ్రాంక్ సర్వే రిపోర్ట్ చెబుతోంది. ధరల పెరుగుదల 9 శాతంగా ఉంది. నగర శివారులో సగటున చదరపు అడుగుకు 6 వేల164 రూపాయలు ఉన్నట్లు పేర్కొంది. హైదరాబాద్ మహానగర శివారు ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్ల నిర్మాణాల సంఖ్య భారీగా పెరుగుతోంది. దీంతో సప్లై-డిమాండ్ అసమతుల్యత ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అఫోర్డబుల్ హౌసింగ్‌లో డిమాండ్ పడిపోయిందని చెబుతున్నారు. సప్లై ఎక్కువగా ఉండటం వల్ల మార్కెట్‌లో ఒత్తిడి పెరిగిందని అంటున్నారు. ఆఫీస్ స్పేస్ లావాదేవీలు పెరిగినట్లు నైట్ ఫ్రాంక్ సర్వే రిపోర్ట్ లు చెబుతున్నాయి. 2025 తొలి త్రైమాసికంలో 4 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ లావాదేవీలు జరిగాయి, ఇది గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 31% పెరుగుదల ఉంది. ఇక ఆఫీస్ అద్దె ధరలు సగటున 9 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. ప్రీమియమ్ హోమ్స్‌కు భారీగా డిమాండ్ పెరిగింది. కోటి రూపాయలపైన విలువ చేసే ప్రీమియమ్ హోమ్స్ అమ్మకాల్లో 28 శాతం వాటా ఉన్నట్లు చెబుతున్నారు.

మొత్తంగా ప్రీమియమ్ హౌసింగ్ పై హైదరాబాదీలు మక్కువ పెంచుకుంటున్నారని చెప్పుకోవచ్చు.

# ప్రయాణికులకు అలర్ట్..

## ఇక విమానంలో ఈ వస్తువులు తీసుకెళ్లలేరు!



ండవ సంఘటన ఎయిర్ చైనా విమానంలో జరిగింది. క్యాబిన్ బ్యాగ్‌లోని లిథియం బ్యాటరీకి మంటలు అంటుకున్నాయి. దీనితో ప్రయాణికులలో భయాందోళనలు చెలరేగాయి. విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ఈ సంఘటనలు అంతర్జాతీయ విమానయాన పరిశ్రమను కుదిపివేసాయి.. ప్రయాణికులకు అలర్ట్.. ఇక విమానంలో ఈ వస్తువులు తీసుకెళ్లలేరు!ఇటీవలి నెలల్లో లిథియం బ్యాటరీ సంబంధిత మంటలు ప్రపంచవ్యాప్తంగా విమానయాన సంస్థలకు పెద్ద ఆందోళనగా మారాయి. ఒక నెలలోపు రెండు ప్రధాన సంఘటనలు జరిగాయి. మొదటిది ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ విమానాశ్రయంలో ఒక ప్రయాణీకుడి జేబులో ఉన్న పవర్ బ్యాంక్ పేలి మంటలు చెలరేగాయి. దీనితో 150 మంది ప్రయాణికులను వెంటనే క్వాంటాస్ లాంజ్ నుండి ఖాళీ చేయించారు.ఇది కూడా చదవండి: అంబానీ ఇంట్లో టీకప్పులు, ప్లేట్ల ఖరీదు ఎంతో తెలిస్తే షాకవుతారు.. శ్రీలంక నుంచి కొనుగోలుఇవి కూడా చదవండిదిగి వస్తున్న బంగారం ధర.. తెలుగు రాష్ట్రాల్లో తులం ధర ఎంతంటే..రెండవ సంఘటన ఎయిర్ చైనా విమానంలో జరిగింది. క్యాబిన్ బ్యాగ్‌లోని లిథియం బ్యాటరీకి మంటలు అంటుకున్నాయి. దీనితో ప్రయాణికులలో భయాందోళనలు చెలరేగాయి. విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ఈ సంఘటనలు అంతర్జాతీయ విమానయాన పరిశ్రమను కుదిపివేసాయి. అంతర్జాతీయ విమానయాన భద్రతా సంస్థలు ఇప్పుడు బ్యాటరీతో పనిచేసే పరికరాల కోసం కఠినమైన నిబంధనలను అమలు చేస్తున్నాయి.ఇది కూడా చదవండి: ఆ రైతులకు గుడ్‌న్యూస్.. ఒకేసారి రూ.4000 పీఎం కిసాన్ డబ్బులు!ప్రయాణికులు ఇకపై తమ చెక్-ఇన్ బ్యాగుల్లో బ్లూటూత్ ఇయర్‌ఫోన్‌లు, పవర్ బ్యాంక్‌లను తీసుకెళ్లలేరు. నిరంతరం యాక్టివ్‌గా ఉండే పరికరాలు నిషేధించారు.మూడు అంతర్జాతీయ విమానయాన సంస్థలు ఇప్పుడు చెక్-ఇన్ లగేజీలో బ్లూటూత్ ఇయర్‌ఫోన్‌లను తీసుకెళ్లడాన్ని నిషేధించాయి.కారణం చాలా సులభం %-% అటువంటి పరికరాలు ఎల్లప్పుడూ యాక్టివ్‌గా ఉంటాయి. అయితే నిబంధనల ప్రకారం లిథియం బ్యాటరీలు ఉన్న పరికరాలను స్విచ్ ఆఫ్ చేయాలి.యుఎఇకి చెందిన ప్రముఖ విమానయాన సంస్థ ఎమిరేట్స్ కూడా భద్రతా సమస్యలను పేర్కొంటూ అక్టోబర్ 1, 2025 నుండి విమానాలలో పవర్ బ్యాంక్‌ల వాడకాన్ని నిషేధించింది. ఇప్పుడు ప్రయాణికులు పవర్ బ్యాంకులను హ్యాండ్ బ్యాగేజీలో మాత్రమే తీసుకెళ్లవచ్చు. కానీ విమాన ప్రయాణంలో వాటిని ఉపయోగించలేరు లేదా ఛార్జ్ చేయలేరు.

# చిన్న పొరపాటు.. బ్యాంకు అకౌంట్లో లక్ష కోట్లు బదిలీ.. తర్వాత ఏం జరిగిందంటే..

బ్యాంకు అంతర్గత వ్యవస్థ గురించి కూడా ఆర్‌బిఐ ఆందోళన చెందుతోంది. బ్యాంకు యాజమాన్యం ఈ సంఘటనకు నలుగురు లేదా ఐదుగురు సీనియర్ అధికారులను దోషులుగా గుర్తించి, వారిని తొలగించిందని చెబుతున్నారు. బ్యాంకులో జరిగిన తప్పును సరిదిద్దడంలో మూడు గంటల..కర్ణాటక బ్యాంక్ ఈ ఉదయం నుండి ట్రెండ్ అవుతోంది. సిబ్బంది చిన్న అజాగ్రత్త వల్ల జరిగిన పొరపాటు ఇప్పుడు బ్యాంకు కార్యాచరణ నిర్వహణ వ్యవస్థపై సందేహాలను రేకెత్తిస్తోంది. రెండేళ్ల క్రితం కర్ణాటక బ్యాంక్ పొరపాటున సుమారు రూ.1,00,000 కోట్లను ఓ వ్యక్తి ఖాతాకు బదిలీ చేసింది. దానిని వెంటనే ఉపసంహరించుకు న్నారు. ఇలాంటి తప్పులు జరగడం సహజం. దీనిని బ్యాంకింగ్ రంగంలో ఫ్యాట్ ఫింగర్ ఎర్రర్ అంటారు. పొరపాటున జరిగే ఎర్రర్. అయితే కర్ణాటక బ్యాంక్ సిబ్బంది ఈ అజాగ్రత్తకు స్పందించిన వేగం, విధానం గురించి ప్రశ్న తలెత్తింది. మనీ కంట్రోల్ వెబ్‌సైట్ ఈ ప్రత్యేక వార్తను ప్రచురించింది. దీనికి సంబంధించి బ్యాంకు నుండి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు.ఇది కూడా చదవండి: మళ్లీ పసిడి రికార్డ్.. బంగారంపై రూ.2,290, వెండిపై రూ.10 వేలు పెంపు! ఇవి కూడా చదవండిఆగస్టు 9, 2023న సాయంత్రం 5:17 గంటలకు కర్ణాటక బ్యాంక్ సిబ్బంది రూ.1,00,000 కోట్లను ఒక %ాదీ% ఖాతాకు బదిలీ చేశారు. తప్పును గుర్తించి దాన్ని తిరిగి పొందే సమయానికి రాత్రి 8:09 గంటలు అయింది. దాదాపు 3 గంటల పాటు అంత భారీ మొత్తం తప్పు ఖాతాలోకి వెళ్లిపోయింది. అదృష్టవశాత్తూ కర్ణాటక బ్యాంకుకు, బదిలీ పొరపాటున జరిగి, నిష్క్రియంగా ఉన్న ఖాతాకు వెళ్లింది. అది నిష్క్రియంగా ఉన్న ఖాతా కాబట్టి దాన్ని సరిచేశారు. బ్యాంకులు తరచుగా పొరపాటున తప్పుడు ఖాతాకు డబ్బును బదిలీ చేశారు. వారు సాధారణంగా నిమిషాల్లోనే దాన్ని సరిచేస్తారు. ఇక్కడ, తప్పును గ్రహించి సరిచేయడానికి కర్ణాటక బ్యాంకుకు 3 గంటలు పట్టింది. అది యాక్టివ్ ఖాతా అయితే, ఖాతాదారుడు డబ్బుతో తమకు కావలసినది చేయగలిగేవారు.బ్యాంకు ఖాతాదారుల మొత్తం డబ్బు బదిలీ:కర్ణాటక బ్యాంకులో ఖాతాదారుల మొత్తం డిపాజిట్లు రూ. 1,04,807 కోట్లు. మొత్తం ఖాతాదారుల డబ్బు తప్పు ఖాతాకు బదిలీ చేశారు బ్యాంకు సిబ్బంది. ఈ డబ్బు పోయినట్లయితే, బ్యాంకు దివాలా తీసేది.ఆరు నెలల తర్వాత బోర్డు స్పృహలోకి..కర్ణాటక బ్యాంకులో జరిగిన తప్పును సరిదిద్దడంలో మూడు గంటల ఆలస్యం జరిగినప్పటికీ, మొత్తం సంఘటన




బ్యాంకు రిస్క్ మేనేజ్‌మెంట్ కమిటీ దృష్టికి తీసుకురావడానికి ఆరు నెలలు పట్టింది. ఈ సంఘటన ఆగస్టు 9, 2023న జరిగింది. బ్యాంకు రిస్క్ మేనేజ్‌మెంట్ విభాగం మార్చి 4, 2024న ఈ సంఘటనను కమిటీ దృష్టికి తీసుకువచ్చింది. అంటే బ్యాంకు యాజమాన్యానికి ఆరు నెలల పాటు ఈ తప్పు గురించి తెలియదని అర్థం. ఆలస్యం అక్కడితో ముగియలేదు. సంఘటనపై నివేదిక ఇవ్వడానికి సర్టిఫైడ్ ఆడిటర్ బ్యాంకు ఐటీ వ్యవస్థలను ఆడిట్ చేయడానికి లోపం ఎక్కడ ఉందో గుర్తించడానికి, లోపాన్ని సరిదిద్దడానికి బోర్డుకు నెలలు పట్టింది. బ్యాంకు అంతర్గత వ్యవస్థ గురించి కూడా ఆర్‌బిఐ ఆందోళన చెందుతోంది. కర్ణాటక బ్యాంకు యాజమాన్యం ఈ సంఘటనకు నలుగురు లేదా ఐదుగురు సీనియర్ అధికారులను దోషులుగా గుర్తించి, వారిని తొలగించిందని చెబుతున్నారు.చిన్న పొరపాటు.. బ్యాంకు అకౌంట్లో లక్ష కోట్లు బదిలీ.. తర్వాత ఏం జరిగిందంటే..కర్ణాటక బ్యాంక్ ఈ ఉదయం నుండి ట్రెండ్ అవుతోంది. సిబ్బంది చిన్న అజాగ్రత్త వల్ల జరిగిన పొరపాటు ఇప్పుడు బ్యాంకు కార్యాచరణ నిర్వహణ వ్యవస్థపై సందేహాలను రేకెత్తిస్తోంది. రెండేళ్ల క్రితం కర్ణాటక బ్యాంక్ పొరపాటున సుమారు రూ.1,00,000 కోట్లను ఓ వ్యక్తి ఖాతాకు బదిలీ చేసింది. దానిని వెంటనే ఉపసంహరించుకు న్నారు. ఇలాంటి తప్పులు జరగడం సహజం. దీనిని బ్యాంకింగ్ రంగంలో ఫ్యాట్ ఫింగర్ ఎర్రర్ అంటారు. పొరపాటున జరిగే ఎర్రర్. అయితే కర్ణాటక బ్యాంక్ సిబ్బంది ఈ అజాగ్రత్తకు స్పందించిన వేగం, విధానం గురించి ప్రశ్న తలెత్తింది. మనీ కంట్రోల్ వెబ్‌సైట్ ఈ ప్రత్యేక వార్తను ప్రచురించింది. దీనికి సంబంధించి బ్యాంకు నుండి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు.ఆ రైతులకు గుడ్‌న్యూస్.. ఒకేసారి రూ.4000 పీఎం కిసాన్ డబ్బులునిష్క్రియంగా ఉన్న ఖాతాకు రూ.1,00,000 కోట్లు బదిలీ..ఆగస్టు 9, 2023న సాయంత్రం 5:17 గంటలకు కర్ణాటక బ్యాంక్ సిబ్బంది రూ.1,00,000 కోట్లను ఒక %ాదీ% ఖాతాకు బదిలీ చేశారు. తప్పును గుర్తించి దాన్ని తిరిగి పొందే సమయానికి రాత్రి 8:09 గంటలు అయింది. దాదాపు 3 గంటల పాటు అంత భారీ మొత్తం తప్పు ఖాతాలోకి వెళ్లిపోయింది. అదృష్టవశాత్తూ కర్ణాటక బ్యాంకుకు, బదిలీ పొరపాటున జరిగి, నిష్క్రియంగా ఉన్న ఖాతాకు వెళ్లింది. అది నిష్క్రియంగా ఉన్న ఖాతా కాబట్టి దాన్ని సరిచేశారు. బ్యాంకులు తరచుగా పొరపాటున తప్పుడు ఖాతాకు డబ్బును బదిలీ చేశారు. వారు సాధారణంగా నిమిషాల్లోనే దాన్ని సరిచేస్తారు. ఇక్కడ, తప్పును గ్రహించి సరిచేయడానికి కర్ణాటక బ్యాంకుకు 3 గంటలు పట్టింది. అది యాక్టివ్ ఖాతా అయితే, ఖాతాదారుడు డబ్బుతో తమకు కావలసినది చేయగలిగేవారు.బ్యాంకు ఖాతాదారుల మొత్తం డబ్బు బదిలీ:కర్ణాటక బ్యాంకులో ఖాతాదారుల మొత్తం డిపాజిట్లు రూ. 1,04,807 కోట్లు. మొత్తం ఖాతాదారుల డబ్బు తప్పు ఖాతాకు బదిలీ చేశారు బ్యాంకు సిబ్బంది. ఈ డబ్బు పోయినట్లయితే, బ్యాంకు దివాలా తీసేది.ఆరు నెలల తర్వాత బోర్డు స్పృహలోకి..కర్ణాటక బ్యాంకులో జరిగిన తప్పును సరిదిద్దడంలో మూడు గంటల ఆలస్యం జరిగినప్పటికీ, మొత్తం సంఘటన బ్యాంకు రిస్క్ మేనేజ్‌మెంట్ కమిటీ దృష్టికి తీసుకురావడానికి ఆరు నెలలు పట్టింది. ఈ సంఘటన ఆగస్టు 9, 2023న జరిగింది. బ్యాంకు రిస్క్ మేనేజ్‌మెంట్ విభాగం మార్చి 4, 2024న ఈ సంఘటనను కమిటీ దృష్టికి తీసుకువచ్చింది. అంటే బ్యాంకు యాజమాన్యానికి ఆరు నెలల పాటు ఈ తప్పు గురించి తెలి యదని అర్థం. ఆలస్యం అక్కడితో ముగియలేదు. సంఘటనపై నివేదిక ఇవ్వడానికి సర్టిఫైడ్ ఆడిటర్ బ్యాంకు ఐటీ వ్యవస్థలను ఆడిట్ చేయడానికి లోపం ఎక్కడ ఉందో గుర్తించ డానికి, లోపాన్ని సరిదిద్దడానికి బోర్డుకు నెలలు పట్టింది. బ్యాంకు అంతర్గత వ్యవస్థ గురించి కూడా ఆర్‌బిఐ ఆందోళన చెందుతోంది. కర్ణాటక బ్యాంకు యాజమాన్యం ఈ సంఘ టనకు నలుగురు లేదా ఐదుగురు సీనియర్ అధికారులను దోషులుగా గుర్తించి, వారిని తొలగించిందని చెబుతున్నారు.


# అంబానీ ఇంట్లో టీకప్పులు, ప్లేట్ల ఖరీదు

## ఎంతో తెలిస్తే షాకవుతారు.. శ్రీలంక నుంచి కొనుగోలు



ఆంటిలియా సమీపంలో నోరిటేక్ బ్రాండ్ స్టోర్ ఉన్నప్పటికీ, ధర వ్యత్యాసాన్ని పరిగణనలోకి తీసుకుని శ్రీలంక నుండి నేరుగా కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నట్లు కూడా నివేదికలు ఉన్నాయి. నోరిటేక్ అతిపెద్ద తయారీ కేంద్రం శ్రీలంకలో ఉంది. బంగారం, ప్లాటినంతో అలంకరించిన.. ముఖేష్ అంబానీకి చెందిన ఆంటిలియా ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఇళ్లలో ఒకటి. ఇంటి ప్రతి మూలను ప్రపంచ స్థాయికి తీర్చిదిద్దారు. అసమానమైన సౌకర్యాలతో అమర్చారు. వంటగది విషయంలో కూడా అంబానీ కుటుంబం రాజీపడలేదు. దశాబ్దంన్నర క్రితం ఆంటిలియాకు వెళ్లే ముందు నీతా అంబానీ వంటగదిని సిద్ధం చేయడంలో ముందున్నారు. నీతా ప్రైవేట్ జెట్‌లో శ్రీలంకకు వెళ్లి వంటగదికి అవసరమైన పాత్రలను కొనుగోలు చేశారట.ఇది కూడా చదవండి: పీఎం కిసాన్ నుంచి 35 లక్షల మంది రైతుల పేర్లు తొలగింపు.. మీ పేరు కూడా ఉందా?వంటగదికి సంబంధించిన వస్తువులను కొనుగోలు చేసేందుకు శ్రీలంకకు వెళ్లడం వెనుక ప్రత్యేక కారణం ఉంది. శతాబ్దాలకు పైగా సంప్రదాయం కలిగిన జపనీస్ పింగాణీ తయారీదారు నోరిటేక్ బ్రాండ్ నుండి ప్రత్యేకమైన ఉత్పత్తులను ఎంచుకోవడం లక్ష్యం. నోరిటేక్ బ్రాండ్ 22 క్యారెట్ల బంగారం లేదా ప్లాటినంతో తయారు చేసిన పింగాణీ పాత్రలకు ప్రసిద్ధి చెందింది.శ్రీలంక నుండి నీతా కొనుగోలు చేసిన టీ కప్పులు బంగారంతో తయారు చేయబడిన ప్రత్యేక డిజైన్లను కలిగి ఉన్నాయి. ఒక టీ కప్పు ధర దాదాపు %వి%3600 (రూ. 3 లక్షలకు పైగా). అలాంటి టీ కప్పులు ఉన్న సెట్‌ను నీతా రూ. 15 కోట్లకు పైగా ఖర్చు చేసి కొనుగోలు చేసినట్లు కూడా నివేదికలు చెబుతున్నాయి. వంటగదికి అవసరమైన 25,000 టపాకాయల ముక్కలతో పాటు టీ సెట్‌ను శ్రీలంక నుండి కొనుగోలు చేసి ప్రైవేట్ జెట్ ద్వారా ముంబైకి తీసుకువచ్చారు. ఇది కూడా చదవండి ఆ రైతులకు గుడ్‌న్యూస్.. ఒకేసారి రూ.4000 పీఎం కిసాన్ డబ్బులు!ఆంటిలియా సమీపంలో నోరిటేక్ బ్రాండ్ స్టోర్ ఉన్నప్పటికీ, ధర వ్యత్యాసాన్ని పరిగణనలోకి తీసుకుని శ్రీలంక నుండి నేరుగా కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నట్లు కూడా నివేదికలు ఉన్నాయి. నోరిటేక్ అతిపెద్ద తయారీ కేంద్రం శ్రీలంకలో ఉంది. బంగారం, ప్లాటినంతో అలంకరించిన 50 సెట్స్‌తో కలిగిన నోరిటేక్ డిన్నర్ సెట్ భారతదేశంలో 800, 2,000 మధ్య ఖర్చవుతుంది. శ్రీలంక నుండి కొనుగోలు చేసినప్పుడు దాని ధర 300 నుండి 500 మాత్రమే. ఈ విధంగా నీతా వంటకాలను సాపేక్షంగా తక్కువ ధరకు కొనుగోలు చేయగలిగింది. వంటగదిలో ఇన్ని పాత్రలు అవసరమవుతాయా అనేది సందేహాస్పదంగా అనిపించవచ్చు. కానీ ఆంటిలియా సాధారణ కార్యకలాపాలను పరిగణనలోకి తీసుకుంటే అది మితిమీరినది కాదు. కుటుంబ సభ్యులతో పాటు ఆంటిలియా 600 మంది సిబ్బంది కూడా ఇక్కడ భోజనం వండుతారు. ఈ వంటగది అత్యాధునిక సాంకేతిక పరికరాలు, సాంప్రదాయ వంట పద్ధతుల కలయికతో అమర్చబడి ఉంది. శాఖాహార ఆహారాన్ని మాత్రమే తయారు చేసిన ప్పటికీ, భారతీయ, విదేశీ శైలులను అవలంబిస్తారు.

# ఇళ్లల్లో అద్దెకు ఉండేవారిపై సుప్రీం కోర్టు సంచలన తీర్పు..



ఏడు దశాబ్దాల (1953కి ముందు) నాటి భూస్వామి-అద్దెదారు వివాదాన్ని పరిష్కరిస్తూ జస్టిస్ జె.కె. మహేశ్వరి, జస్టిస్ కె. వినోద్ చంద్రన్ లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. సుప్రీంకోర్టు ఈ వాదనను పూర్తిగా తోసిపుచ్చింది. సుప్రీంకోర్టు.. అద్దెదారులు ఇంటి యజమానులు ఎప్పటికీ కాలేరని సుప్రీంకోర్టు ఒక ముఖ్యమైన తీర్పు ఇచ్చింది. ఇంటి యజమానుల హక్కులను బలోపేతం చేసే తీర్పును కోర్టు ఇచ్చింది. వారు 5 సంవత్సరాలుగా లేదా 50 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నా, ఆస్తిపై ఎప్పటికీ యాజమాన్యాన్ని తీసుకోలేరని స్పష్టం చేసింది. యజమాని అంగీకరించినంత కాలం అద్దెదారునికి భూమిని ఉపయోగించుకునే హక్కు ఉంటుంది. ఈ తీర్పు భూస్వాముల హక్కులను బలోపేతం చేయడమే కాకుండా, దశాబ్దాలుగా కొనసాగుతున్న కౌలుదారు-భూస్వామ్య వివాదాలకు గట్టి ముగింపు పలికింది. ఢిల్లీలో ప్రారంభమైన ఈ కేసు, ఆస్తి యజమాని జ్యోతి శర్మ, అద్దెదారు విష్ణు గోయల్ మధ్య చాలా కాలంగా కొనసాగుతున్న వివాదం.ఇది కూడా చదవండి:: పీఎం కిసాన్ నుంచి 35 లక్షల మంది రైతుల పేర్లు తొలగింపు.. మీ పేరు కూడా ఉందా? విష్ణు గోయల్ 1980ల నుండి జ్యోతి శర్మ ఇంట్లో అద్దెకు నివసిస్తున్నాడు. అతను అద్దె చెల్లించడం పూర్తిగా ఆపివేసే వరకు 30 సంవత్సరాలకు పైగా ఎటువంటి అంతరాయం లేకుండా అక్కడ నివసించాడు. యజమాని ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకోలేదనే వాస్తవం ఆధారంగా, గోయల్ ప్రతికూల స్వాధీన సిద్ధాంతం కింద ఆస్తిపై తన వాదనను స్థాపించాడు. అయితే జ్యోతి శర్మ కూడా ఆస్తిని ఖాళీ చేయాలని కోరుతూ కోర్టులో కేసు దాఖలు చేశారు.

# వారెవ్వా.. ప్రయాణికులకు ఇది కదా కావాల్సింది..

## ఈ రైలులో వేడి నీటితో స్నానం.. నో ఎక్స్‌ట్రా ఛార్జీలు..

ప్రయాణికుల కోసం రైల్వే శాఖ ఎప్పటికప్పుడు సరికొత్త సౌకర్యాలు కల్పిస్తుంటుంది. ఈ క్రమంలో ప్రయాణికులకు మరో గుడ్ న్యూస్ తెలిపింది. వందే భారత్ స్లీపర్ రైళ్లలో ప్రయాణికుల సౌకర్యార్థం వేడి నీటి స్నాన సదుపాయాన్ని ప్రవేశపెడుతోంది. ఇది ముఖ్యంగా దూర ప్రయాణాలు చేసే వారికి ఎంతో ఉపయోగపడనుంది. ఫస్ట్ ఏసీ ప్రయాణికులకు ఈ సేవ పూర్తిగా ఉచితంగా అందించనున్నారు.వారెవ్వా.. ప్రయాణికులకు ఇది కదా కావాల్సింది.. ఈ రైలులో వేడి నీటితో స్నానం.. నో ఎక్స్‌ట్రా ఛార్జీలు..రోజుకు లక్షలాది మంది ప్రయాణించే భారతీయ రైల్వే, ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని తమ సేవలను నిరంతరం మెరుగుపరుస్తోంది. ముఖ్యంగా చలికాలంలో ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో దూర ప్రయాణాలకు వెళ్లే వారికి భారతీయ రైల్వే ఒక గొప్ప శుభవార్త చెప్పింది. దేశంలోనే అత్యంత ఆధునికమైన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ యొక్క స్లీపర్ వెర్షన్‌లో త్వరలో ప్రయాణికులకు స్నానం చేయడానికి వేడి నీటి సదుపాయం అందుబాటులోకి రానుంది.ఈ అధునాతన సౌకర్యం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ యొక్క స్లీపర్ వెర్షన్‌లో ప్రవేశపెట్టబడుతుంది. ఇప్పటికే వేగం మరియు అత్యాధునిక ఫీచర్లకు ప్రసిద్ధి చెందిన వందే భారత్ రైళ్లు, ఈ కొత్త సదుపాయంతో మరింత ఆకర్షణీయంగా మారనున్నాయి. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ యొక్క స్లీపర్ వెర్షన్‌లో ఈ ప్రత్యేక ఫీచర్ ప్రవేశపెట్టబడుతుంది. ఇప్పటికే వేగం, అత్యాధునిక ఫీచర్లకు ప్రసిద్ధి చెందిన వందే భారత్ రైళ్లు, ఈ కొత్త సదుపాయంతో మరింత ఆకర్షణీయంగా మారనున్నాయి.




ఢిల్లీ నుండి కాశ్మీర్ లేదా దక్షిణ గమ్యస్థానాలు వంటి రాత్రిపూట ప్రయాణం అవసరమయ్యే సుదీర్ఘ మార్గాల్లో నడిచే వందే భారత్ స్లీపర్ రైళ్లలో ఈ హాట్ షవర్ సౌకర్యం ప్రయాణికులకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

ఫస్ట్ ఏసీలో ఉచితం!ఈ సదుపాయం కోసం ప్రయాణీకులు ఎంత చెల్లించాలి అనే సందేహం అక్కర్లేదు. ఫస్ట్ ఏసీ ప్రయాణీకులకు ఈ వేడి నీటి స్నానపు సౌకర్యం పూర్తిగా ఉచితం. ఈ సేవ ఫస్ట్ ఏసీ ఛార్జీలోనే చేర్చుతారు. కాబట్టి అదనపు ఛార్జీ చెల్లించాల్సిన అవసరం లేదు. ఇతర కోచ్‌లు ఈ సేవలు అందుబాటులో ఉండవు. వందే భారత్ స్లీపర్ రైలుతో పాటు రాజధాని, దురంతో, ఇతర సూపర్‌ఫాస్ట్ రైళ్ల వంటి కొన్ని ఎంపిక చేసిన ప్రీమియం రైళ్లలోని ఫస్ట్ ఏసీ కోచ్‌లలో కూడా ఇప్పటికే వేడి నీటి స్నానపు సదుపాయం అందుబాటులో ఉంది.



భారతీయ రైల్వేలు ప్రయాణికులకు రైలు పట్టాలపై కూడా హోటల్ స్థాయి లగ్జరీ అనుభూతిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి.ప్రస్తుతం ఆటోమేటిక్ డోర్లు, అధునాతన భద్రతా వ్యవస్థలు, ఇతర ప్రీమియం సేవలను అందిస్తున్న వందే భారత్ రైళ్లు, ఈ కొత్త ఫీచర్‌తో ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణంతో పాటు హోటల్ లాంటి సౌకర్యాలను కూడా అందిస్తున్నాయని రైల్వే అధికారులు తెలిపారు.

# ప్రయాణికులకు అలర్ట్ ఆరు ప్రధాన నగరాలకు విమానాలు రద్దు




భద్రతా కారణాల దృష్ట్యా ఎయిర్ ఇండియా మే 13, 2025న జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు వెళ్లే అన్ని విమానాలను రద్దు చేసింది. ఇటీవలి పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతల తర్వాత ఈ విమానాశ్రయాలన్నీ ఇటీవల తిరిగి ప్రారంభమయ్యాయి. పాకిస్తాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో, భారత విమానయాన సంస్థలు ప్రయాణీకులకు కీలక సూచనలు జారీ చేశాయి. భద్రతా కారణాల రీత్యా పలు విమానాలు రద్దు చేస్తున్నట్లు తెలిపింది. అలాగే, ప్రయాణీకులు చెక్ ఇన్ కోసం మూడు గంటలు ముందుగానే ఎయిర్ పోర్ట్‌కు చేరుకోవాలని ఎయిర్ ఇండియా ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. భారత్ పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నందున, దేశవ్యాప్తంగా విమానాశ్రయాలలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ నేపథ్యంలో 75 నిముషాల ముందే చెక్ ఇన్ క్లోజ్ అవుతుందని ఎయిర్ ఇండియా తెలిపింది. ప్రయాణీకులు భద్రతా తనిఖీలు చెక్ ఇన్ ఫార్మాలిటీస్ పూర్తి చేసుకోవడానికి సమయానికి ముందే తమ తమ విమానాశ్రయాలకు చేరుకోవాలని ఎయిర్ ఇండియా, ఇండిగోతో పాటు స్పైస్‌జెట్ విజ్ఞప్తి చేశాయి. మే 13న జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే విమానాలను ఎయిర్ ఇండియా రద్దు చేసింది. సోమవారం రాత్రి 11:38 గంటలకు సోషల్ మీడియా పోస్ట్‌లో ఎయిర్ ఇండియా కంపెనీ ఒక ప్రకటనలో, కొత్త పరిణామాల దృష్ట్యా, ప్రయాణికుల భద్రతను అత్యంత ప్రాధాన్యతగా పరిగణిస్తున్నామన్నారు. జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే విమానాలను మే 13, 2025న రద్దు చేసినట్లు తెలిపింది. తమ బృందం పరిస్థితిని చురుగ్గా పర్యవేక్షిస్తోందని ఎయిర్‌లైన్ తెలిపింది. భారత్-పాకిస్తాన్ మధ్య సైనిక వివాదం నేపథ్యంలో తాత్కాలికంగా మూసివేసిన తర్వాత సోమవారం పౌర విమానాల కోసం తిరిగి తెరిచిన విమానాశ్రయాలలో ఈ ఆరు విమానాశ్రయాలు ఉన్నాయి. అమృత్‌సర్‌లో ముందుజాగ్రత్త బ్లాక్‌అవుట్ చర్యలు అమలు చేసిన తర్వాత సోమవారం సాయంత్రం అమృత్‌సర్‌కు వెళ్లే ఇండిగో విమానం దేశ రాజధానికి తిరిగి వచ్చిందని వర్గాలు తెలిపాయి.

# ఒక మొబైల్ నంబర్‌కు ఎన్ని ఆధార్

## కార్డులను లింక్ చేయవచ్చు




మొబైల్ నంబర్‌ను ఆధార్‌కు లింక్ చేయడం తప్పనిసరి. ఆధార్ సంబంధిత సేవలను పూర్తి చేయడంలో ఆధార్ కార్డును మరెవర ఉపయోగించకుండా నిరోధించడంలో మొబైల్ నంబర్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ పరిస్థితిలో ఒక మొబైల్ నంబర్‌కు ఒక ఆధార్ కార్డును మాత్రమే.. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ భారతదేశంలోని పౌరులకు ఆధార్ కార్డులను జారీ చేస్తుంది. ఈ ఆధార్ కార్డులో 12 అంకెల సంఖ్యలు ఉన్నాయి. ఆధార్ కార్డులో 12 అంకెల సంఖ్య మాత్రమే కాకుండా పేరు, చిరునామా, వయస్సు, లింగం, వేలిముద్రలు, ఐరిస్ వంటి ముఖ్యమైన వివరాలు కూడా ఉంటాయి. ఈ ఆధార్ కార్డు ఒక వ్యక్తి భారతీయ పౌరుడని నిర్ధారిస్తుంది. దీని కారణంగా భారతదేశంలో ఆధార్ కార్డును వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు.

**ఆధార్ కార్డుకు మొబైల్ నంబర్‌ను లింక్ చేయడం ఎందుకు అవసరం?**

మొబైల్ నంబర్‌ను ఆధార్‌కు లింక్ చేయడం తప్పనిసరి. ఆధార్ సంబంధిత సేవలను పూర్తి చేయడంలో ఆధార్ కార్డును మరెవరూ ఉపయోగించకుండా నిరోధించడంలో మొబైల్ నంబర్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ పరిస్థితిలో ఒక మొబైల్ నంబర్‌కు ఒక ఆధార్ కార్డును మాత్రమే లింక్ చేయడం సాధ్యమేనా అని చాలా మంది ఆలోచిస్తున్నారు. ఈ సందర్భంలో ఒక మొబైల్ నంబర్‌కు ఒక ఆధార్ కార్డును మాత్రమే లింక్ చేయవచ్చా? లేదా ఒకే మొబైల్ నంబర్‌కు ఒకటి కంటే ఎక్కువ ఆధార్ కార్డులను లింక్ చేయవచ్చా? అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. ఇప్పుడు దాని గుర్తించి తెలుసుకుందాం.

**ఒక మొబైల్ నంబర్‌కు ఒక ఆధార్ కార్డును మాత్రమే లింక్ చేయవచ్చా?**

భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ నిబంధనల ప్రకారం.. ఒక మొబైల్ నంబర్‌కు బహుళ ఆధార్ కార్డులను లింక్ చేయడానికి అనుమతి ఉంది. కానీ దానిపై కొన్ని పరిమితులు ఉన్నాయి. ఒకే కుటుంబ సభ్యులు తమ ఆధార్ కార్డులను ఒకే మొబైల్ నంబర్‌కు లింక్ చేసుకోవచ్చు. ఉదాహరణకు, పిల్లలు తమ ఆధార్ కార్డులను వారి తండ్రి లేదా తల్లి మొబైల్ నంబర్‌కు లింక్ చేయవచ్చు. అదేవిధంగా కుటుంబ సభ్యులు ఏ కుటుంబ సభ్యుడి ఆధార్ కార్డులను ఏ మొబైల్ నంబర్‌కైనా లింక్ చేయవచ్చు. కుటుంబ సభ్యులు కాని స్నేహితులు సహా ఎవరి ఆధార్ కార్డులను మొబైల్ నంబర్‌కు లింక్ చేయడానికి అనుమతి లేదు.

# ఫ్లైఓవర్ ఓవర్ బ్రిడ్జి ఈ రెండింటి మధ్య తేడా ఏమిటి



ఫ్లైఓవర్ అనేది రోడ్లు లేదా రైల్వే లైన్లపై నిర్మించే ఒక రకమైన వంతెన. దీని ప్రధాన ఉద్దేశ్యం ట్రాఫిక్‌ను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా వెళ్లడం. ఒక రద్దీగా ఉండే కూడలి వద్ద చాలా.. మీరు కూడా రోజూ రోడ్లపై ప్రయాణిస్తుంటే ఫ్లైఓవర్, ఓవర్ బ్రిడ్జి వంటి పదాలను చాలాసార్లు విని ఉంటారు. చాలా సార్లు మనం ఈ రెండు పదాలను ఒకేలా భావిస్తాము. అలాగే తేడా తెలియకుండానే వాటిని ఉపయోగిస్తాము. కానీ ఫ్లైఓవర్, ఓవర్ బ్రిడ్జి రెండు వేర్వేరు విషయాలు, అవి కూడా వేర్వేరు అవసరాలకు అనుగుణంగా నిర్మిస్తారని మీకు తెలుసా? ఈ రెండింటి మధ్య అసలు తేడా ఏమిటి? అవి ఎక్కడ ఉపయోగిస్తారో తెలుసుకుందాం.

**ఫ్లైఓవర్ అంటే ఏమిటి?**

ఫ్లైఓవర్ అనేది రోడ్లు లేదా రైల్వే లైన్లపై నిర్మించే ఒక రకమైన వంతెన. దీని ప్రధాన ఉద్దేశ్యం ట్రాఫిక్‌ను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా వెళ్లడం. ఒక రద్దీగా ఉండే కూడలి వద్ద చాలా వాహనాలు వస్తూ పోతూ ఉంటాయి. ఒక ఫ్లైఓవర్ నిర్మిస్తే కొన్ని వాహనాలు కింద ఉన్న రోడ్డుపై నడుస్తూనే ఉంటాయి. కొన్ని వాహనాలు ఫ్లైఓవర్ మీదుగా వెళతాయి. దీనివల్ల కూడలి వద్ద ట్రాఫిక్ జామ్ సమస్య చాలా వరకు తగ్గుతుంది. ఫ్లైఓవర్లు సాధారణంగా సుదూర ట్రాఫిక్ కోసం నిర్మిస్తారు. అలాగే నగరాల్లో లేదా శివార్లలో ఉండవచ్చు. వాహనాలు త్వరగా, సురక్షితంగా వెళ్ళగలిగే విధంగా వీటిని రూపొందించారు.

**ఓవర్ బ్రిడ్జి అంటే ఏమిటి?**

ఓవర్ బ్రిడ్జి కూడా ఒక రకమైన వంతెన. కానీ దాని ప్రధాన విధి రోడ్డు లేదా రైల్వే లైన్ మీదుగా పాదచారులకు లేదా తక్కువ వేగంతో ప్రయాణించే వాహనాలకు మార్గాన్ని అందించడం. రైల్వే స్టేషన్ల దగ్గర పాదచారుల కోసం నిర్మించిన వంతెనలను మీరు తరచుగా చూసి ఉండవచ్చు. అవి ఓవర్ బ్రిడ్జిలు. భద్రతను నిర్ధారించడమే ఓవర్ బ్రిడ్జి ఉద్దేశ్యం. ఇది రద్దీగా ఉండే రోడ్లు లేదా ప్రమాదకరమైన రైల్వే లైన్లను దాటడానికి సురక్షితమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. ఓవర్‌బ్రిడ్జిలు సాధారణంగా ఫ్లైఓవర్‌ల కంటే చిన్నవిగా ఉంటాయి. పాదచారులు, సైక్లిస్టులకు వసతి కల్పించడానికి రూపొందించారు.

**గందరగోళం ఎందుకు వస్తుంది?**

గందరగోళానికి అతి పెద్ద కారణం ఏమిటంటే రెండూ భూమి నుండి ఎత్తులో నిర్మించి ఉంటాయి. అలాగే పైనుండి దాదాపు ఒకేలా కనిపిస్తాయి. కానీ మనం వాటి ఉపయోగం, నిర్మాణ స్థలాన్ని చూసినప్పుడు రెండింటికీ వేర్వేరు అవసరాలు, వేర్వేరు విధులు ఉన్నాయని స్పష్టమవుతుంది.

**నేటి స్మార్ట్ సిటీలలో రెండూ ముఖ్యమైన పాత్ర:**

దేశంలో పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ దృష్ట్యా, ప్రభుత్వం ప్రతి పెద్ద నగరంలో ఫ్లైఓవర్లు, ఓవర్ బ్రిడ్జిలను నిర్మిస్తోంది. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గడమే కాకుండా సమయం కూడా ఆదా అవుతుంది. ఫ్లైఓవర్లు నగరాలకు వేగాన్ని పెంచుతుండగా, ఓవర్ బ్రిడ్జిలు రైల్వే గేట్లు, సాధారణ అడ్డంకులను దాటడానికి సురక్షితమైన మార్గాలను అందిస్తాయి.

# క్రమంగా దిగి వస్తున్న పసిడి వెండి ధరలు నేడు ప్రధాన నగరాల్లో ధరలు ఎలా ఉన్నాయంటే





